Reg. No. 1118.

ఆంధ్రపత్రిక

విడిపత్రిక ఒకఅణా.

౩౦౧౪౫

Founder : K. NAGESWARA ROW

VOL 31. THE ANDHRA PATRIKA MADRAS, FRIDAY, 17 11 1944 No 186

విశ్వబ్రాహ్మణులకు విజ్ఞాపన

మా పౌన్ మార్కు పారిన్ వజ్రములను

మీ పూరి వ్యాపారులవద్ద పరీక్షించి చూచినారా?

లేనిచో నేటికే పరీక్షించుడు.

వజ్రములు సమానమైనవి. తయారించువారు:—

టి. ఎస్. తంగవేలుపిళ్ళ & జ. కే. సుందరరాజన్.

బిగ్ బజారు: షరాఫ్ వ్యాపారులు: తిరుచినాపలి:

భారతరాజ్యాంగ నిర్మాణం

తయారుచేయుబాధ్యత భారతీయులదే

భారత అసెంబ్లీలో ప్రశ్నలు

న్యూఢిల్లీ, నవంబరు 15: నేటివరకు భారతఅసెంబ్లీలో ప్రశ్నోత్తరముల సమయమందు భారతభవిష్యద్రాజ్యాంగ నిర్మాణం విషయమై కొన్నిప్రశ్న లడుగబడెను.

భారతదేశ రాజ్యాంగ నిర్మాణ సమస్య ను గురించిన ప్రాథమిక కూప్లాండుగారి నివేదిక విషయ లో ప్రభుత్వంవారి వైఖరి యేమిటని కృష్ణమాచారిగారు అడిగిన ప్రశ్నకు సమాధానమిస్తూ సభానాయకుడైన సర్ సుల్తాన్ అహ్మదుగారు ఇట్లన్నారు: "భారతదేశ భవిష్యద్రాజ్యాంగ విధాన నిర్మాణాన్ని భారతీయులకే వదలివేయడం ప్రభుత్వంవారి సంకల్పమై యున్నది. అందువల్లనే కూప్లాండుగారి సూచనలను సమాలోచనచేసే ప్రశ్నగాని, ఆసూచనలకు సంబంధించిన విషయమై తమవైఖరిని నిర్ణయించే ప్రశ్నగాని ప్రభుత్వంవారికి రాజే లేదు. ఆయనగారి నిగమన సిద్ధాంతాలను గురించి ఎవరి అభిప్రాయాలు ఎలావున్నా, కూప్లాండుగారి నివేదిక భారత రాజ్యాంగ విధాన సమస్యల సమగ్ర పరిశీలన అని చెప్పడానికి ఎంతమాత్రమూ సందేహం లేదు. ఈవిషయాన్ని గురించి ఆలిండియా రేడియోవారు ఏర్పాటుచేసిన రేడియో ప్రసంగాలు ప్రజల్లో రాజ్యాంగ నిర్మాణ సమస్యలను గురించి యోచనలు రేకెత్తించడానికిన్ని, చర్చలు సాగింపజేయడానికిన్ని అనే ఉద్దేశింపబడినవి."

ప్రొఫెసరు కూప్లాండుగారు తెచ్చిపెట్టిన ఈ సూచనల నిర్మాణంలో సభానాయకుడుగాని, ఆయన సహచరులో మరెవరయినా కాని ఏమియినా పాత్ర వహించారా అని కృష్ణమాచారిగారు అడిగారు. ఎవరూ అందులో పాత్ర వహించలేదని సర్ సుల్తాన్ అహ్మదుగారు జవాబిచ్చారు.

నియోగిగారు:—కూప్లాండు నివేదిక సూచిస్తున్న పద్ధతులుమీద ఒక రాజ్యాంగ విధాన ప్రణాళికను తయారుచేయడానికై ప్రత్యేక నిర్దిష్టమైన ఒక అనధికార సంఘం ఏకాంతంగా భారత ప్రభుత్వంవారి యాజమాన్యాన ఢిల్లీలో సమావేశం కానున్న సంగతి నిజమా?

సర్ సుల్తాన్ గారు:—ఆ సంగతి నాకేమీ తెలియదు.

చేనేత కేంద్రసంఘం

చేనేతపరిశ్రమతాలూకు లాభప్రయోజనాల అభ్యుదయానికై ఒకానొక అఖిల భారత చేనేత కేంద్ర సంఘాన్ని స్థాపించే విషయం ప్రభుత్వంవారి ఆలోచనలోనున్నదని వాణిజ్య సభ్యుడైన సర్ ఆజీజుల్ హక్కుగారు నేటి అసెంబ్లీ సమావేశంలో నూలు, గుడ్డల విషయమై తరిసిన ప్రశ్నపరంపరకు సమాధానమిస్తూ చెప్పారు.

ఈ తలపెట్టిన సంఘంయొక్క విధి విధాయకాలు ఇలా వుంటాయి: 1. భారతదేశంలో ఉత్పత్తి అవుతున్న నూలు మొత్తంలో చేనేతయందు ఆదరాసక్తులు గల రాష్ట్రాలకున్ను, సంస్థానాలకున్ను ఎంత పరిమాణం సప్లయి చేయాలి అనే విషయమై తగిన సిఫార్సులు చేయడం; 2 అద్దకపు రంగులు, తత్సంబంధమైన రసాయనాలు, ఇంకా ఇలాంటి అవసర వస్తువులూ ఉచితమైన ధరలకు సంపాదించే విషయంలో చేనేత పరిశ్రమదారులకు వలసినంతగా తోడ్పడడము; 3. భారతీయ చేనేత సరుకులను మార్కెట్టులో పెట్టే ఉత్తమోత్తమ పద్ధతులను సమాలోచించుట; 4. కేవలం రసాయనాల పరిశోధనలకన్నా అతిముఖ్యంగా మార్కెట్టు పరిశోధనలు సాగించేదుకు వీలుగా పరిశోధన ప్రణాళికలను నిర్వహించుట; 5. భారత ప్రభుత్వంవారు సహాయ సౌకర్యాల కొరకై యిచ్చిన గ్రాంటులను సక్రమంగా వినియోగించి పాలించుట సదరు సంఘంలో రాష్ట్రీయ ప్రభుత్వాల ప్రతినిధులను, చేనేత పరిశ్రమ తాలూకు ప్రతినిధులను, సంస్థానాల ప్రతినిధులను, మిల్లుల ప్రతినిధులను, నూలు వర్తకం తాలూకు ప్రతినిధులనూ కూడ చేర్చుకోవలెనని సంకల్పం.

జన్నూదాసు మెహతా ఉద్యోగం

జన్నూదాసు మెహతాగారు బర్మా ప్రభుత్వంలో భారతప్రభుత్వ ప్రతినిధిగా నియమింపబడినారని డాక్టరు ఖరేగారు అవినాశలింగం చెట్టిగారికి ఇచ్చిన ఒక లిఖిత సమాధానంలో తెలిపారు

ప్రశ్న: ప్రభుత్వంవారి వేతన పాందుడు ఈ లాభసాటి ఉద్యోగాన్ని స్వీకరించినారుకదా, యింకాకూడా వారు ఈ అసెంబ్లీలోని తమ స్థానాన్ని యథాపూర్వంగా నిలుపుకోవడానికి వారికి అనుమతి యివ్వబడినదా?

జవాబు: అవును. ఇవ్వబడినది. వారి కిష్టమైతే వారు తమ స్థానాన్ని యథాప్రకారం నిలుపుకోవచ్చు.

ఈ ఉద్యోగాన్ని యుద్ధనిర్వహణకు సంబంధించిన కార్యాలకోసమై ఏర్పరుపబడిన ఒక ఉద్యోగంగా ప్రభుత్వంవారు సర్టిఫైచేసియున్నారనీ, అందుచే వారు రాజీనామా చేయనక్కరలేదనియు ఖరేగారు చెప్పారు.

బట్టల ఉత్పత్తి

వర్తమాన సంవత్సరంలో భారతదేశమంతటనేకడ్డబట్టల ఉత్పత్తి దాదాపు 63000 లక్షల గజాలు ఉండవచ్చునని వాణిజ్యసభ్యుడు నియోగిగారి ప్రశ్నకు జవాబిస్తూ చెప్పాడు. అంతా సవ్యంగా జరిగినట్లయితే పైసంవత్సరానికి ఈమొత్తము 65000 లక్షలకు పెరగవచ్చునని కూడా చెప్పాడు. ఇందులో 15000 లక్షల గజాలు చేనూలు ఉత్పత్తి సరుకు; మిగిలినది మిల్లు సరుకు. ఇందులో రక్షణ శాఖోద్యోగులకై 9000 లక్షల గజాలకంటె ఎక్కువ తీసుకోబడదు. మరి 6000 లక్షల గజాలు జనసామాన్యానికు యెపమతుల కోసమై తీసుకోబడును. జపాను యుద్ధంలోకి ప్రవేశించడంతో సూయజు తూర్పు దక్షిణాలలోనున్న దేశాల అవసర సరఫరాలకు అంతవరకూ అనుకొంటూవచ్చిన ఆధారం కాస్తా పోయింది. ఆ కారణంచేత భారత ప్రభుత్వంవారు సంయుక్త రాజ్యాలవారికి తాము చేయదలపెట్టిన సహాయ ప్రయత్నాలలో ఇదీ ఒకభాగంగా వారికనీసపు అత్యవసర వాంఛితాలను తీర్చే విషయంలో వారికి వీలయినంతమట్టుకు సహాయం చేయడానికి నిశ్చయించుకొన్నాము.

శాంతిమహాసభలో స్పెయినుకు స్థానం

వుండదని కామన్సులో ప్రభుత్వసభ్యుని సూచన

"సంయుక్తజాతుల యుద్ధధృషికి వాస్తవముగా తోడ్పడనట్టివారికి శాంతిసభ ఎదుట ప్రాతిధ్య మందవలెనో శాంతిధారణను గురించిన చర్చలలో ఎదుట పాల్గొనవలెనో బ్రిటిషుప్రభుత్వమునకు సంబంధించినంతవరకు స్పష్టమగుచున్నది." అని విదేశాంగకార్యాలయమునకు చెందిన రాజ్యాంగ మంత్రియగు రిచర్డుబాకాసు సభలో నేడు జనరల్ ఫ్రాంకోనుగురించియు, శాంతిసభనుగురించియు అడిగిన ప్రశ్నకు సమాధానము చెప్పెను.

ఈ సమాధానము యెంతో సంస్కృతిపరముగా నున్నదనియు, జనరల్ ఫ్రాంకో జాప్యముచేసి ప్రజాతంత్రమును గురించి పలుకుచున్నమాటకు బ్రిటిషు ప్రభుత్వము మోసపోదని ఎంచుకొనవచ్చునాయని స్వతంత్ర సభ్యుడు డ్రిబెర్గు అడిగెను. కొందఱనుకొన్నట్లు కాక బ్రిటిషుప్రభుత్వము చాల మెలకువతో నున్నదని రిచర్డ్ లా తెలిపెను.

జనరల్ డిగాల్‌కు స్టాలిన్ ఆహ్వానం

శీఘ్రమేమాస్కోకుపయనం

లండన్, నవంబరు 15: మాస్కోకు విచ్చేయవలసిందని మార్షల్ స్టాలిన్ జనరల్ డిగాల్‌ను ఆహ్వానించినాడు. డిగాల్ ఆహ్వానమంగీకరించెను.

సోవియట్ ప్రభుత్వము జనరల్ డిగాలును మాస్కోకు విచ్చేయగోరుచు ఆహ్వానించినది డిగాల్ అంగీకరించెను ఆహ్వానమును అంగీకారమును నేడు పారిస్‌లో సాధికారముగా వెల్లడించిరి. జనరల్ డిగాల్ అంగీకారము తాత్కాలికపు దనియు, ఫ్రెంచిప్రభుత్వ అభిప్రాయసారముగ ఆహ్వానమున్నదని యు వక్కాణించిరి. జనరల్ డిగాల్ త్వరలో ప్రయాణము చేయ తలపెట్టుచున్నాడు. విదేశాంగమంత్రి జార్జిస్ బిడాల్ ఆయన వెంట వెళ్ళును - సోవియట్ ప్రధాన నగరమునకు డిగాల్ వెళ్ళుట కిదే మొదలు.

దక్షిణాఫ్రికాకు గాంధిజీ రాయబారం

న్యూఢిల్లీ, నవంబర్ 16; మహాత్మాగాంధి పనర భారత ప్రభుత్వాన్ని చేపుకునే టట్లయితే, దక్షిణాఫ్రికాకు ఆయనను రాయబారంపంపే విషయాన్ని ప్రభుత్వంవారు ఆలోచిస్తారని సామ్రాజ్యసంబంధాల సభ్యుడైన డాక్టర్ ఎన్. బి. ఖరే ఇవ్వాళ కేంద్రశాసనసభలో మాట్లాడుతూ అన్నాడు.

మహాత్మాగాంధీకి ఫిల్డుమార్షల్ స్మట్స్‌కూ గల స్నేహాన్ని పురస్కరించుకుని భారతప్రభుత్వం గాంధీజీకి దక్షిణాఫ్రికాకు పోయేందుకు వలసిన సౌకర్యాలను సమకూర్చాలని శాసనసభలో సూచింపబడింది. దానికి సమాధానంగా ప్రభుత్వసభ్యుడు పై ముక్కలన్నాడు.

ప్రిటోరియా ఒడంబడికకూడ భారతీయులకు అవమానకరమైనది

మణిలాల్ గాంధిగారి ప్రకటన

వార్ధాగంజ్, నవంబరు 15: నేటాలు, ఫినోక్స్ లనుంచి వచ్చే "ఇండియన్ ఒపీనియన్" పత్రికాసంపాదకుడు మణిలాల్ గాంధి ఈ దిగువ ప్రకటనచేసినాడు.

"దక్షిణాఫ్రికా ప్రధాన మాత్యుడున్నూ కాంగ్రెసు నాయకులున్నూ కలసి ప్రిటోరియా ఒడంబడిక చేసుకొన్నారు. జానిని అనుసరించి చేసిన నివాస నిరోధకచట్టమును గురించి నేటాలు రాష్ట్రీయ కవున్సిలులో చర్చజరిగింది. ఆ సందర్భములో తీవ్రమయిన వాదము వచ్చింది. ఇందులో ఇండియా గవర్నమెంటువున్నూ సంబంధము ఉంది. ఇండియా గవర్నమెంటువారున్నూ, దక్షిణాఫ్రికా కాంగ్రెసు నాయకులున్నూ ఈ చట్టము లోగడ జరిగినఒడంబడికను వ్యతిక్రమిస్తున్నదని గోలపెట్టినారు. ఇందులో కొన్ని అపార్థములు ఉన్నవి. అని హిందూదేశ ప్రజలకు అర్థము అయ్యేట్లు చెప్పవలసి ఉంది. ప్రిటోరియాఒడంబడిక ప్రకారమునడచుకొన్నట్లయితే బాగుండేది అనే అభిప్రాయము ప్రజలలో వ్యాపించిపోయింది. ఈ నూతనచట్టాన్ని ఏవిధముగా అంగీకరించారో అవిధముగానే ప్రిటోరియాఒడంబడికనున్నూ అంగీకరించారు ఈ విషయము ఇదివరకే ట్రాన్సువాల్ ఇండియన్ జాతీయవర్గనాయకులు గ్రహించి ఉన్నారు. నేనున్నూ ఇదివరకే ఈ విషయములో ప్రకటనము చేసి ఉన్నాను. ప్రిటోరియా ఒడంబడిక ప్రకారము హిందువులు భూమిని ఆస్తిగా కొనకోవచ్చునుకాని కొన్నిప్రదేశాలలో నివసించడానికి మాత్రము వీలులేదు ఇది ప్రిటోరియా ఒడంబడికలోని ముఖ్యాంశము. కొత్త చట్టము ప్రకారము ఈ హక్కున్నూ పోతున్నది. దక్షిణాఫ్రికాలో ఉన్న ఇండియనులున్నూ, ఇండియా వారున్నూ ఇంతకాలమూ వారూవీరూ అనే విభాగము పనికిరాదని పోరాడినారు. 1927 వ సంవత్సరములో కేప్‌టవున్‌లో ఒక ఒడంబడిక జరిగింది. ఆ ఒడంబడికకు ఈ ప్రిటోరియా ఒడంబడిక విరుద్ధముగా ఉంది. ఆ ఒడంబడిక చాలా న్యాయము అయింది. ఇటువంటి సందర్భములో ఇండియా గవర్నమెంటువారు ఇండియా జాతీయగౌరవానికి విరుద్ధముగా ఉన్న యీ ఒడంబడికను యెట్లా అంగీకరించినారో దురూహ్యముగా ఉంది. ఒకవేళ దక్షిణాఫ్రికా ప్రభుత్వమువారున్నూ, ఇండియా గవర్నమెంటువారున్నూ ఈ విషయములో రాజీ అయినారని అనుకోడానికిన్నీ వీలులేకుండా ఉంది.

దక్షిణాఫ్రికాలో ఉన్న హిందూ సంఘమువారు జాతీయ గౌరవాన్నే పాటిస్తున్నారు. ఆర్థిక లాభాన్ని పాటిస్తున్నా ఈ ఒడంబడికను అంగీకరించరు. ఇండియా గవర్నమెంటువారు అంగీకరించజాలరు. అందువల్ల ఇది ఇండియా పరిష్కారము చేయవలసిన గడ్డు ప్రశ్న. ప్రిటోరియా ఒడంబడికనూ, పెర్గింగ్ ఆక్టును ఇండియా ఖండించవలెను. ఈ విషయములో ఏమాత్రమూ రాజీపడకూడదు. ఇదంతా ఇండియాలో ఉన్నవారి చేతులలోఉంది. డాక్టరుఖరే ఈ విషయములో సెంట్రల్ ఎసెంబ్లీలో ధైర్యముగా ఎదురుకొన్నాడు. సెంట్రల్ ఎసెంబ్లీ సభ్యులందరూ ఆయన్ను బలపరిచినారు హైకమీషనరు ఇంటికి చేరవలెనని నేను ఇదివరకే చెప్పి ఉన్నాను. దక్షిణాఫ్రికా రాజీ హైకమీషనర్ సూచించినటుగా, హైకమీషనరుకు ఇంటికి పిలిచిపోవలనే తన్ని బలవంతపెడినారనే అపఖ్యాతిలేకుండా మానవలెను.

మీకు బ్రిలియంటైన కావలెనా?

జాబ్‌కో దాని విషయంలో అద్వితీయమైనది.

బెంగాలు క్షామానికి బియ్యం ఎగుమతులు కారణం

అంతర్జాతీయ వాణిజ్య మహాసభలో భారతప్రతినిధి ప్రకటన

సరకులకు ఎక్కువ ధరలు చెల్లింపబడినవను వాదవు ఖండన

రాజకీయసమస్యలకు భారతప్రతినిధులు ఎక్కువప్రాముఖ్యమిచ్చుచున్నారను ఆరోపణ

న్యూయార్కు, నవంబరు 15. యుద్ధకార్యములకు బ్రిటిష్‌ప్రభుత్వంవారు భారతదేశంలో ఎక్కువధరలు పెట్టి సరకులుకొనిరని నిన్నటిదినము అంతర్జాతీయ వాణిజ్యమహాసభలో బ్రిటిష్ ప్రతినిధి గావించిన ప్రకటనను భారతప్రతినిధివర్గపు నాయకుడు సర్ చునీలాలు మెహతాగారు ఖండిస్తూ, భారతదేశంలో జీవితవుఖర్చులు అధికమైన విషయాన్ని దృష్టియందుంచుకొనిన ప్రభుత్వంవారిచ్చిన ధరలు హెచ్చు ధరలు కానియు, పైపెచ్చు యుద్ధకార్యాలకు బెంగాలులో ఏర్పడిన క్షామమునకు ప్రత్యక్షసంబంధమున్నదనియు చెప్పిరి.

సర్ మెహతాగారు తమ ఉపన్యాసంలో ఇకను ఇట్లు చెప్పిరి:

సరకులకు ఎక్కువధరలివ్వబడెనా

ఒక బెంగాలురాష్ట్రములో ప్రభుత్వంవారు చాలా సామగ్రులనుకొన్నారు. కాని సామాన్యజనులు ఏ ధరలకు కొనుక్కొనుచున్నారో అంతకంటె తక్కువజీతలకే సర్కారువారు యీ సరకులనుకొన్నారు అదుపల్లో బెంగాలులో వస్తువుల గిరాకీ ఏర్పడినది

సర్కారువారు యుద్ధావసరములకొన్నటువంటి సరకులకు అసలదినబడి ఖర్చున్నూ, పైన నూటికి 10 వంతు లాభమున్నూ లెక్కకట్టి ధరలు నిర్ణయించి ప్రయివేటు ఆసాములవద్దనూ, వ్యాపారసంస్థలవద్దను సరకుకొన్నారు. సదరు ఆసాములవద్దను ప్రయివేటు కంపెనీలవద్దను మిగిలియున్న సరకును బాహాటంగా అమ్ముకోవచ్చునన్నారు. 1943 నవంబరు మధ్యవరకు దేనినింగు పద్ధతిని ఆసాములపరచలేదు. ధరలు కూడా కంట్రోలు చేయలేదు. అందుకు ఫలితమేమిటంటే, సామాన్య ప్రజలకు కావలసిన సరకులకు ధరలు విపరీతంగా పెరిగినవి.

యుద్ధానికి పూర్వము సంసారపు ఖర్చు రూ 100 తో సరిపోతే ఇప్పుడు జీతగ్యయం 125 వరకు లేదా 150 వరకు అమెరికాలోను ఇంగ్లాండులోను హెచ్చింది. ప్రపంచంలోని యితర రాజ్యాల లెక్క ప్రమాణాలనుబట్టి ధరల హెచ్చుదల ఎంతవరకున్నదో అంతమేరకుమాత్రమే ఇండియా గవర్నమెంటు వారు హెచ్చుధరలిచ్చి తమసరకులను కొన్నారుగాని, భారతదేశంలోని ధర హెచ్చు ప్రమాణమునుబట్టి, సర్కారువారు హెచ్చు ధర లివ్వలేదు.

బియ్యం ఇండియాయందు నిరాశకు, మధ్యప్రాచ్యమునకు యుద్ధావసరములకు క్రింద ఎగుమతి చేయబడుతోంది. అందువల్ల బెంగాలుకు తగినంత బియ్యంసప్లయి లేకపోయెను. ఆ కారణంచేతనే బెంగాలులో విశేషంగా క్షుధార్తులై మరణించారు. ఈ విధంగా యుద్ధప్రయత్నములకున్ను బెంగాలులోని జనక్షయానికిన్ని చాలా సన్నిహిత సంబంధం కలదు. బెంగాలులో ఆకలిబాధకు తాళలేక కనీసం 10 లక్షల మంది చనిపోయినప్పిమ్మట ఇండియాకు గోధుమల సప్లయి అవచ్చింది.

అంతర్జాతీయ వర్తకవ్యాపారపు ఒడంబడికలను తయారుచేసికొనుసమయమందు భారతదేశానికి సాంకేతవాణాలవలు ఉన్నవనే విషయమును గమనించవలసి యున్నదని యీ అంతర్జాతీయ వ్యాపారసభలో భారతదేశ ప్రతినిధి వాదించాడు.

బ్రిటిష్-అమెరికను అధ్వర్యం

లండను, నవంబరు 15: న్యూయార్కు హెరాల్డు ట్రిబ్యూను పత్రిక యిలా వ్రాసింది:

అంతర్జాతీయ వర్తక వ్యాపార మహాసభలో బ్రిటిషువారు అమెరికావారు కలిసి అనేక కీరసనాములు నూనె గనుల వ్యాపార విషయంలో ఒడంబడికలు తయారుచేసికొనడం చూస్తే సభకువచ్చిన భారతీయప్రతినిధులు చాలా ఆందోళన పడుతున్నారు అంతర్జాతీయ వ్యాపార వ్యవహారములను గూర్చి చర్చించుటకు వేర్పరుచబడిన కమిటీలు సభవారిచే ఏర్పాటు చేయబడెను. మొత్తము 8 సెక్షనులు ఏర్పరచబడెను. వానిలో 8 సెక్షనులకు బ్రిటిషు ప్రతినిధులే అధ్వర్యత వహించియున్నారు. ఈ విషయంకూడా భారతీయ ప్రతినిధులకు ఆందోళన కారణంగానే ఉంది.

ముడిసరకుల వ్యాపార విషయమై జాయింటు వ్యాపార కూటముల విషయమై సభలో భారతీయ ప్రతినిధులు కొన్ని విషయములను చర్చకు తెచ్చినప్పుడు సభవారికి చీకాకుగా ఉంటున్నది. ఈ సమావేశంలో భారతీయుల ప్రతినిధులు తమ దేశం తాలూకు రాజకీయ సమస్యలను ప్రాముఖ్యమునకు తెచ్చుచున్నారను అభిప్రాయం వ్యాపించుచున్నది.

లండను, నవంబరు 15: 'ఇండియా వ్యవహారాలలో అధికార క్రమాలంతో' అనేక గ్రంథాలువ్రాసిన ఎడ్వర్డు థాంప్సన్ గారి కుమారుడగు మేజరు థాంప్సను (28 సం॥ వయస్సు) ఒక యుద్ధకార్య సందర్భంలో గత జూనమాసంలో జర్మనులచేతను, జర్జేరియనుల చేతను హత్యగావింపబడెను.

నాగార్జునకొండ శిల్పసంపద

మార్చే ఉద్దేశం ప్రస్తుతంలేదట

మదరాసు, నవంబరు 16: నాగార్జునకొండ శిల్పసంపదలో కొన్నివస్తువులు మదరాసునకు వెంటతెస్తున్న ఓవర్సీరు కె. రామమూర్తిగారిని మాచర్ల స్టేషనువద్ద ప్రజలడ్డగా పోలీసువారు జిల్లాకలెక్టరు అనుమతిపొందంది, వాటిని రవానాచేయరాదని ఉత్తర్వుచేసినట్లు, దానిపై అతను గుంటూరుజిల్లాకలెక్టరుని చూడదోయిరనియు, అనుమతిపొందగానే, వాటిని వెంటా మదరాసునకు తేనున్నారనియు రూఢిగ తెలియుచున్నది.

ఈ వస్తువులు స్థిరంగా మార్చుటకై ప్రస్తుతం రవాణా చేయడంలేదనియు, దేశంబయలో మదరాసులో జరుగనున్న అ. భా. చరిత్రమహాసభకు వచ్చు ప్రతినిధులకు, యీ శిల్పకళావైభవం చూపే ఉద్దేశంతో ఒక ప్రదర్శనం ఏర్పాటుచేసి అందు ప్రదర్శింపవెక్కన్నంతో చేయబడిన "బ్రిక్కుటక్కో" మరి వాల్లు వస్తువులుమాత్రమే తెప్పిస్తున్నా మనియు, తిగీ అనినాగార్జునకొండకు మార్చబడుననియు, ఆర్కాలజీ శాఖ మదరాసు అధికారవర్గమునుండి తెలియుచున్నది.

ఇటీవల మదరాసులో జరిగిన ఒకసభ కొరకు నాగార్జునకొండనుండి "పూర్ణకుంభం" అనునది తెప్పించబడినది. అది యింకను యిక్కడనేయున్నది. పురావస్తుశాఖయందు, ప్రాచీన వస్తువులు బగచోటనుండి యిచోటికి కదల్చరాదను నిబంధన ఏమీలేదు. పరిశోధనలవల్ల లభించిన వస్తువులు ప్రభుత్వపుఆస్తి. అని ఎక్కడ ఉంటే ఎక్కువ ఉపయోగమో నిర్ణయించే అధికారి స్థానికశాఖా కార్యాలయం సూపరింటెండెంటే. అతనిపై అధికారి డైరక్టరు జనరలు ఆఫ్ ఆర్కేలజీ. సాధారణంగా అతను స్థానికోద్యోగులను అంగీకరించవలెను. అందువల్ల ఇది ఇండియా పరిష్కారము చేయవలసిన గడ్డు ప్రశ్న. ప్రిటోరియా ఒడంబడికనూ, పెర్గింగ్ ఆక్టును ఇండియా ఖండించవలెను. ఈ విషయములో ఏమాత్రమూ రాజీపడకూడదు. ఇదంతా ఇండియాలో ఉన్నవారి చేతులలోఉంది. డాక్టరుఖరే ఈ విషయములో సెంట్రల్ ఎసెంబ్లీలో ధైర్యముగా ఎదురుకొన్నాడు. సెంట్రల్ ఎసెంబ్లీ సభ్యులందరూ ఆయన్ను బలపరిచినారు హైకమీషనరు ఇంటికి చేరవలెనని నేను ఇదివరకే చెప్పి ఉన్నాను. దక్షిణాఫ్రికా రాజీ హైకమీషనర్ సూచించినటుగా, హైకమీషనరుకు ఇంటికి పిలిచిపోవలనే తన్ని బలవంతపెడినారనే అపఖ్యాతిలేకుండా మానవలెను.

సూచనలకు పరే అనే ఆచారంగలదు. కాదనుటకు ఘట్టికాపణా లంటే అనవచ్చు. ఇదివరకున్న సూపర్నెంటు యిటువంటి శిల్పకళావస్తువులను కదల్చే ఉద్దేశం కలవాడు కాడనియు, యిప్పుడున్న అధికారి శిల్పకళా ప్రాచీనవస్తు శాస్త్రమునందు ఎక్కువశ్రద్ధ గలవారనుటచే వాటిని ఎల్లరకు చూపి ఎక్కువప్రకటన గావించుటకు యిట్టి ప్రదర్శనము తీర్పాటు చేయుచున్నారనియు తెలియుచున్నది.

నాగార్జునకొండ మారుమూలనుండుటచే అందరికి అందుబిడిగా లేక తగిన ప్రబోధం జరగలేదనియు, అనటి ప్రాచీనవస్తు సముదాయమును కలకత్తా మ్యూజియమునకు మార్చాలని లోగడ నొక సూచనయుండెననియు, దానిపై ప్రభుత్వ ఉత్తరువు రీమా పడలేదనియు, తిగీ జరుగుచక్కిపుకు ప్రాణంపోయబడినదనియు, వదంతి వ్యాపించుటచేతను; ఆ సమయ మునసే ఓవర్సీరు యీ వస్తువులను మదరాసునకు కదల్చుటచేతను ఆంధ్రులలో అలజడి ఎక్కువై, ప్రతికూలాందోళనకు బీజం చేకూరింది. కేంద్రకార్యాలయంవారి నిర్ణయం ఇంకా జరుగకపోవడం నిజంకాకపోవచ్చు నంద్రగిరిలోనున్న స్థానిక కార్యాలయానికి వస్తువులు స్థిరంగా మార్చాలను ఉత్తరువులు రాకపోవడం నిజం కావచ్చు. కాని స్థిరంగా మార్చే అధికారంగూడ స్థానిక సూపర్నెంటుగారికేగలదు. ఓవర్సీరు బదిలీ అయి వెళ్లిపోతూ, నాగార్జునకొండలో లక్షరూపాయలపోసి కట్టిన మ్యూజియం యిద్దరు వాచరుల స్వాధీనంలోమాత్రం ఉంచబడుచున్నది. కనుక పరిస్థితులన్నీ చూస్తే ప్రభుత్వోద్యోగులు చెప్పుతున్నదంతా నిజమైన, చెప్పకుండా వుంచింది ఇంకెంతోగలదని అనుకోడానికి అవకాశం లేకపోలేదు.

శాసనసభ్యుల ప్రకటన

గుంటూరు, నవంబరు 15: దేశభక్తి కొండా వెంకటప్పయ్య పంతులు, కె.

2 వ పేజీ చూడుడు

హిట్లరు, జపాను ప్రయాణం

లండను నవంబరు 16: విల్లీ ఫ్రిసార్ అనే ప్రముఖుడు జర్మను వ్యవహారాలలో బాగా తెలిసినవాడు. ఇతడు హిట్లరు యొక్క నడవడికలను, అతని రాజకీయ వ్యవహారాలను సుమారు 20 సం॥ల కాలము శ్రద్ధగా పరిశీలించి పరిశోధించియున్నాడు. విల్లీ ఫ్రిసార్‌గారు డెయిలీ హెరాల్డు పత్రికకు యిలా వ్రాశారు.

హిట్లరు, గోరింగతోకూడా కలిసి జపానుకు ప్రయాణమైపోతూ వుండవచ్చును. అక్కడికి జపాను చక్రవర్తియైన మీకడోను హిట్లరు స్వయంగా సందర్శించి పశ్చిమ ఖండం లోని జర్మనీకి ప్రాచ్య ఖండంలోని జపానుకు ఉన్న అక్షరాజ్య కూట సంబంధాలను మరింత బలపరతరము చేయడలంచి జపానుకు పోతున్నాడు. ఉత్తర చైనాలో నాంకింగు నగరమందు జపానుకు లోబడిన చైనా ప్రభుత్వమే ప్రస్తుతం ఏర్పడి ఉంది. ఈ నాంకింగు ప్రభుత్వము కూడా అక్షరాజ్య కూటంలో చేరునట్లుగా ప్రోత్సహించడానికి హిట్లరు అక్కడికి వెళ్లుచుండవచ్చు. జర్మనీనుంచి బయలుదేరిన హిట్లరు జలాంతర్గామిలో సముద్రగర్భంలో ప్రయాణంచేసి జపానుకు పోవచ్చు లేదా, రష్యామీదుగా సంచారం పోవచ్చు లేదా, వుత్తర ధృవ ప్రాంతం మీదుగా పోవచ్చు

స్పెయిన్‌లో అంతర్యుద్ధం

రెండువారాలలో ప్రారంభం కావచ్చును

లండను, నవంబరు 15: స్పెయినులో ఫ్రాంకోతాలూకు ప్రభుత్వమైన సైనికులు సుమారు 15 వేల మంది గల పెద్ద సైన్యం స్పెయిను సరిహద్దులవద్ద పిరనీసు పర్వతములవద్ద అంతరాయ పడమరగా చేర్పబడియున్నదని లండనునుండి ఒక ప్రత్యేకవిలేఖరి తెలియజేయుచున్నాడు.

పూర్వము స్పెయినులో అంతర్యుద్ధము జరిగినప్పుడు ఫ్రాంకోనేవాని యుద్ధపరిస్థితులనుగూర్చి ఏ విధంగా ప్రతికూలంగా ప్రకటనచేస్తూ వుండేవాడో అదేవిధముగా ఇప్పుడుకూడా ప్రతిదినము ఫ్రాంకోనేవాని ఇష్టమందు ఒక ప్రకటనచేస్తూ ఉంటాడని తెలియుచున్నది. అప్పటి స్పెయినులో జరిగిన అంతర్యుద్ధమునందు అంతర్యుద్ధమే తిరిగి ఇప్పుడు జరుగవచ్చును. ఫ్రాంకో యిప్పుడుచేస్తే యుంచిన సేనలు ఫలాంగిస్టు పార్టీకి చెందిన సైనికులతో నిండియున్నవి. ఇప్పుడు ఫ్రాంకో ప్రభుత్వంలో యుద్ధశాఖా మంత్రిగా పనిచేస్తున్న జనరలు జోర్డానాగారే సర్వసైన్యాధిపత్యం వహించారు.

అందోరాకు ఉత్తరంగా మూడు గోర్జిల్లా సైనికదళములు ఉన్నాయి. ఈ సంగతి ఫ్రాంకోకు తెలుసు. ఈ మూడు గోర్జిల్లా డివిజనులలో ఒకటి స్పెయిను సరిహద్దులకు 30 మైళ్ల దూరంలో ఉంది. మరొక డివిజను గోర్జిల్లాసేన స్పెయిను సరిహద్దువద్ద ఇంకొకటి సమీపంలోనే ఉంది. ప్రస్తుతం, తమను బాటుచేసే దేశభక్తుల పక్షాలు అక్కడక్కడ పిరనీసు పర్వత ప్రాంతాలలో ఉన్నాయి. ఈ పక్షాలు అప్పుడప్పుడు స్పెయినులోనికి చొరబడుతున్నాయి. అక్కడ స్పెయినులోని పట్టణాలలో రహస్యంగా తిరుగుబాటు తంత్రం చేస్తున్న ముఠాలతో చెల్లి కలుసుకుంటూ ఉంటాయి. స్పెయినులోనికి ప్రవేశించి ఈ భక్త దేశభక్తుల ముఠాలవారు మామూలు పౌరుల దుస్తులనే ధరించి తిరుగుతూ ఉంటారు. ఆయుధాలు ఏమీన్నీ చేతబట్టకొని తిరుగరు.

అదిన్నీగాక ఫ్రాంకోయొక్క కులయందు అసంతృప్తి వ్యాపించి చాలావరకు తగ్గిపోతున్నాయి. ఫ్రాంకు పక్షమునుండి విడిపోయి దేశభక్తులతో ముఠాలలోనికి కొందరు లేచుచు వస్తున్నారు.

స్పెయిను దేశంలోని అంతర్గత వ్యవహార పరిస్థితులు క్రద్ధగా పరిశీలించుచున్న ప్రముఖులు రెండు వారాలలోపల స్పెయిను సరిహద్దు పత్రికలలో పెద్దఖర్చులతో ప్రకటించవలసిన పరిస్థితికి రాగలదని అంటున్నారు.

వేలం ప్రకటన

శ్రీకాకుళం సబ్‌జడ్జీ కోర్టులో
O. S. 68/37 E. P. 126/44.

వాది:—గంగాధరభట్ల వెంకటేశం పంతులు.
ప్రతివాదులు:—శ్రీ జనార్దనపాత్రి దివాను భక్షి మహాపాత్రో వగైరాలు.

ఈ నెంబరు ప్రతివాదులతాలూకు బాకీవసూలుండం తాలూకా నడిపిఖండం యిస్తువా అనే పేరుగల బాకీవ యెస్టేటు ప॥ భూ॥ యు 172 లలో యు 29-0 లు మాత్రము తే 28-12-44 దిని పగలు 10 నుండి 5 గం॥ వరకు కోర్టుయెదుట కోర్టువారిచే వేలం వేయబడును. సర్కారుపాట రు 14,500 నుండి వేలం కాబడును.

శ్రీకాకుళం 8-11-44 } భైరి కామేశ్వరశర్మ, బి.ఎ., బి.ఎల్., వాదితరపు యెడ్వకేటు.

ప్రకటన

పశ్చిమ గోదావరిజిల్లాలోని కొన్ని రూరలు వైద్యశాలలకు కర్రసామాను సరఫరాచేయుటకు ది 30-11-1944 తేదీ సాయంకాలము 4 గంటలకు సీలుచేయబడిన కవర్లలో టెండర్లు తీసుకోబడును. టెండర్లు స్వయముగానాని, పోస్టుద్వారాగాని పంపుటకోవచ్చును. టెండరుపరతులున్నూ, కావలసిన సామానుల వివరములు తెలుపు షెడ్యూలున్నూ జిల్లాబోర్డు ఆఫీసునుండి దరఖాస్తుపై సరఫరా చేయబడును. టెండర్లు అందునిమిత్తమై యేర్పాటుచేయబడిన నమూనాఫారములో పంపవలెను. సదరు నమూనాఫారము ఒకరూపాయి ఖరీదు చెల్లించి దరఖాస్తు చేసినవారలకు జిల్లాబోర్డు ఆఫీసునుండి సరఫరా చేయబడును.

(సం.) గ్రంథి వెంకటరెడ్డి,
అధ్యక్షులు, ప॥ గో॥ జిల్లాబోర్డు, ఏలూరు.

మద్రాసు రేసులు
1944-45
ఆటం మీటింగు
18—11—44 శనివారం
25—11—44 శనివారం
టోట్ బెటింగు
1-వ టోట్ — రు. 10/-
2-వ టోట్ — రు. 2-8-0

కర్పూరారిష్ట
అంటువ్యాధుల రోజులలో కలరా, అజీర్ణానికి ప్రశస్తమైన ఔషధం.
సీసా రు. 0-12-0. పోస్టేజి రు. 0-9-0.
మూరి - కల్ప - రసాయనం
తగ్గూరికలిసిన ఔషధం.
టైఫస్, టైఫాయిడ్, ఉష్ణము, స్మారకము తప్పుట, మూర్ఛలు మొదలగువాటికి ప్రశస్తమైనది.
సీసా రు. 1-8-0. పోస్టేజి రు. 0-9-0.
KAVIRAJ
N. N. SEN & CO., LTD.,
AYURVEDIC CHEMISTS, DRUGGISTS & PHYSICIANS,
18/1&19, Lower Chitpur Road
CALCUTTA.
లోకల్ స్టాకిస్టులు:
రవి అండ్ కో, బందర్ వీధి, మద్రాసు.



గంటల పంచాంగం

తారణ సం॥ మార్గశిర శు॥ ద్వితీయ
1944 నం॥ నవంబరు 17 శుక్రవారం
శు॥ ద్వి తె 5-36 అనూ ప 11-52 వర్జ్యం సా 5 39 మొ 7-18 కు.
శు॥ తృతీయ నవంబరు 18 శనివారం
శు॥ తృ తె 5 30 జ్యే ప 12-43 వర్జ్యం లేదు.

ఆంధ్రపత్రిక

తారణ సం॥ మార్గశిర శు॥ ద్వితీయ
శుక్రవారము

మహిళోద్ధరణ

సిద్ధాంత రీత్యా హిందువులకు స్త్రీ దేవతా స్వరూపిణి. అనుభవంలో మాత్రం స్త్రీ అబల; పరాధీన; గృహకృత్యాది కర్మలు కొన్నిటికి మాత్రమే అర్హురాలు. అనుభవానికీ సిద్ధాంతానికీ గల ఈ వ్యత్యాసాన్ని తొలగించి, పురుషులతో బాటు స్త్రీలకు సమాన ప్రతిపత్తిని స్థాపించేందుకై కొన్ని సంవత్సరాలుగ హిందూ సంఘంలో తీవ్రమైన కృషి జరుగుతూవుంది. ఇతర దేశాలతోపోల్చి చూచేట్టయితే భారత మహిళోద్యమం అనతికాలంలోనే ఎన్నదగిన అభివృద్ధి గాంచిందని చెప్పవచ్చు. ఇంతా అధికంగానూ, బాహుళ్యంగానూ ఈ వుద్యమం వర్ధిల్లలేదంటే అందుకు దేశం యొక్క పరాధీనతే ప్రధాన కారణం. ఏ సంఘం యొక్క పురోభివృద్ధిగానీ, ఆ సంఘంలో వుండే స్త్రీల అభ్యుదయం మీద ఎక్కువ ఆధారపడివుంటుంది. ఇందుకు సందేహం లేదు. కాని, స్త్రీ జనాభ్యుదయానికి విద్యా, విజ్ఞానం ముఖ్యసాధనాలు. భారత మహిళా సంఘంలో నూటికి ఇద్దరిని మించి అక్షరాస్యులు లేరు భారత దేశపు స్త్రీలలో తెలివి రెండుపాళ్లు, తెలివి తక్కువ 98 పాళ్లు అని శ్రీమతి కనుపర్తి వరలక్ష్మమ్మగారు ఆలంకారికంగా చెప్పినా, ప్రస్తుత సంఘపరిస్థితులకు ఈ వర్ణన బహుపొందిగ్గా కుదిరిపోయింది. ఈ పరిస్థితి తలకిందుగా మారాలి. నూటికి 98 మంది స్త్రీలు విద్యావతు లయ్యేటందుకు ప్రయత్నించాలి.

నివారింపదగిన వ్యాధుల వల్ల హిందూదేశంలో ఏటేటా 50 లేక 60 లక్షలమంది మరణిస్తున్నారు. వైశేషం దాటి, యౌవనవంతు లయ్యేలోపుగా నూటికి యాభై మంది అకాల మృత్యువాత బడుతున్నారు. అజాగ్రత్తవల్ల వైతే నేమి, చికిత్సకు తగిన సౌకర్యాలు లేకపోవడంచేత నేమి, సాధారణ దుర్బలత్వం వల్ల నేమి, వెయ్యి స్త్రీలకు దాదాపు 20 మంది స్త్రీలు శాశ్వతంగా భవిష్యజీవితానికి పనికిరాని వారౌతున్నారు. మూడు లక్షల మంది స్త్రీలకు ఒక్కరేసి చొప్పున స్త్రీ డాక్టరున్నారు. 216 మైళ్లకు ఒక్క నర్సు కంటె ఎక్కువ లేదు. మొత్తం హిందూదేశంలో నర్సు సంఖ్య ఒక్క లండను నగరంలో వుండే నర్సుల లెక్కకు సమం. ఇది సామాన్య పరిస్థితి. కాటకాలూ, అంటువ్యాధుల వల్ల జనించే అసాధారణ పరిస్థితుల్లో సంభవించే మరణాలకిక అంతేలేదు. దేశానికి ఈ పరిస్థితి తొలగవలెనంటే పురుషులకంటె స్త్రీలు అధికంగా వైద్యవిద్యలో ఉత్తీర్ణులు కావాలి. సాధారణవిద్యా వ్యాప్తికైనా, స్త్రీ ఉపాధ్యాయినులను ఎక్కువగా నియమించడమూ, నర్సరీపాఠశాలలో స్త్రీలకే ఎక్కువ ప్రాముఖ్య మివ్వడమూ అవసరము. నూతన విద్యా ప్రణాళికను నిర్మించిన సార్జెంటు గారు తమ నివేదికలో సూచించారు. కస్తూరిబాబాయి నిర్వహణ విషయంలో కూడా స్త్రీల విద్యా, ఆరోగ్యాభివృద్ధులే ప్రధాన కర్తవ్యాలుగా గాంధి మహాత్ముడు ప్రతిపాదించాడు. అందుచేత, ఇక మీదట ప్రభుత్వంవారు సృష్టించే విద్యావిధానంలో గానీ, ప్రజల స్వంత ప్రయత్నాలలో గానీ స్త్రీ విద్యాభివృద్ధికి తగినంత దోహదం వుంటుందని విశ్వసించవచ్చు. బాలబాలికలకు నిర్బంధ విద్యా విధానంతో బాటు స్త్రీలలో పయోజనవిద్య వ్యాపింపజేయవలెనని మహిళాసభాధ్యక్షురాలు చేసిన సూచన ఈ సందర్భంలో గమనించదగ్గది. వారసత్వపు హక్కుల విషయంలోనూ, వృత్తి విద్యలూ, చేతి పరిశ్రమలు మొదలైన వాటిని స్త్రీలకు గలిపే విషయంలోనూ ఆంధ్రమహిళాసభవారు చేసిన తీర్మానాలు అలోచనీయాలు. కేవలం సభ్యులు తీర్మానాలతో తృప్తిపొందక ఆంధ్ర మహిళా సంఘం వారు ఆంధ్రదేశమంతటా స్త్రీజనోద్ధరణకై నిరంతర కృషి జరపవలెనని ఆశిస్తున్నాము.

హాలెండులో బ్రిటిష్ పురోగమనం

మెట్టు ఉచ్చుబిగింపబడుచున్నది

పారిస్, నవంబరు 15: మెట్జుకు యీశాన్యాన జర్మనుల పలాయన మార్గం 3 మైళ్లకు బిగింపబడినది. జనరల్ పేటన్ సేనలు తమగరమునకు చుట్టుముట్టుతూ ఉచ్చును, బిగింపజేస్తున్నవి. చుట్టూ కమ్మన్న కోటలను జర్మనులు గోల్పోవుచున్నప్పటికీ వారు కడవరకు ఆనగరంలో బహుశా పోరాడి తీర్తారని అనుకోవచ్చు. పశ్చిమంలో యీయండ్ ఒలీయమైన డ్రియాంటుకోటను మిత్రబలాలు ఒకవైపు వదిలివేసి ముందుకు వెళ్లెను.

అమెరికనులు మెట్జుకుపశ్చిమాన హ్యూమాజుట్ జెస్సీ అను రెండుకోటలు తిరిగొన్వెళ్లే పద్ద ఇల్లాంగే అను మరోకోటను పట్టుకున్నారు. ఇతరదళాలు మెట్జుదక్షిణాన 3 మైళ్లలోనున్న మాగ్నిసమీపంలోనున్నవి.

మెట్జు పశ్చిమంలో రెండుమైళ్ల దూరమునగల మాలిన్‌లెస్ మెట్జు పొలిమేరలలో యిప్పుడు పోరాటం సాగుచున్నది. తియోన్విల్లే, కోసెన్స్ మాకర్‌నేదీ స్థావరం ఉత్తాంజే స్థావరంతోకలిసిపోయి 14 మైళ్ల వరకు విస్తరించియున్నది. నగరానికి 2½ మైళ్లు, ఆగ్నేయంలోనుండే పెల్‌స్రేల మిత్రసేనల వశమైనది. పోయిల్లీ పెల్‌స్రేల మధ్య ఒకగుట్టమీద జర్మనుల ప్రతిఘటన తీవ్రంగా నున్నది. పలాయనానికి వీలయే 9 మైళ్ల వెడల్పు ప్రదేశంలో యింకా 4 మంచిరస్తాలు జర్మనుల అధీనంలో ఉన్నవి.

హాలెండులో పురోగమనం

లండన్, నవంబరు 15: బ్రిటిషు అమెరికన్ సేనలు మంచు ఆవృతమైన వోజెస్ కొండలప్రదేశంనుంచి హాలెండు పల్లపు ప్రదేశాలవరకు అనేక మట్టగులు సాగిస్తున్న కారణముగ వారు శత్రుసేనలను వెనుకకు నెట్టివేయగలుగుచున్నారు. జనరలు డెసీ బలాలు ప్రారంభించిన కొత్త దాడిమూలాన వారు నోర్డు, వస్సెంకాలువలపై 8½ మైళ్ల పొడువులో స్థావరం కలుగజేసుకున్నవి.

నిగ్రెజెన్ ప్రాంతాన కొత్తదాడి

నిగ్రెజెన్ ప్రాంతం కడివైపున నిన్న వీకటి పడకముందు బ్రిటిషు సేనలు ప్రారంభించిన దాడి జయప్రదంగా సాగుతూ రెండు ముఖ్యకాలువలకు అవల మిత్రబలాలుస్థావరాలు ఏర్పరచుకొడంపీలైంది.

24 జపాన్ నావల ముంపు

లండన్, నవంబరు 15: దూరప్రాచ్య సముద్రాలలో బ్రిటిషు జలాంతర్గాములు 24 జపాను నౌకలను ముంచిపట్టు లడ్మిరాల్టీ ప్రకటన వెలువరుచున్నది.

బుడాపెస్టువద్ద భీకర పోరాటం

జర్మను తీవ్ర ప్రతిఘటన

మాస్కో, నవంబరు 15: సోవియటి ఆదనపు సేనలు బుడాపెస్టుకు సమీపిస్తున్న కొద్దీ పోరాటం అతి ఉగ్రంగా చెలరేగుచున్నది. జర్మనులు టార్నల్ మాలినోవిస్కీ దళాల కదలికను తీవ్రంగా ప్రతిఘటిస్తున్నారు. ఇవ్వట జర్మనుల బలమైన నుది రక్షణశ్రేణి కూలినది. హంగరీ ముఖ్యపట్టణానికి యిరవైమైళ్లతో సంబంధం లేకుండా ఇయుటకు ఉత్తరాన ఒక రైలు మార్గాన్ని రష్యనులు ఛేదించవలసి యున్నది. జర్మనులు యీ ప్రదేశములందు అతి మొండిగా పోరాడుచున్నారు. బుడాపెస్టు బాల్కన్ సులతో వారి యొక్క సప్లయి మార్గాలకు కూడలి స్థానం. బుడాపెస్టుచుట్టూ రక్షణశ్రేణిలో చాలాచోట్ల గండ్లుపడియున్నవి. రష్యనులు కడపటి పెద్దదాడి జరిపితే అవి పూర్తిగా ధ్వంసమైపోగలవు. అపుడు యుద్ధం నగర వీధులలోకి నూరును.

తూర్పుప్రష్యానగంలో యుద్ధం స్తబ్ధంగా నున్నది.

స్కోపాజ్జే ఆక్రమణ

రెండురోజులపాటు వీగులకో పోరాటంసాగినమీదట యుగోస్లావియా దేశభక్త సేనలు మాసిడోనియా ముఖ్యపట్టణమగు స్కోపాజ్జేను వశపరచుకొన్నవని స్వతంత్ర యుగోస్లావు రేడియో యీరాత్రి తెలిపెను.

భామోకు 4 మైళ్లలో చైనా సేనలు

క్యాండి, నవంబరు 15: వాయవ్య బర్మాలో పశ్చిమాననుండి కాలెమ్యో నిరాటికి దాడి జరుగుచున్న అయిదవ భారతీయ డివిజను ఉత్తరంగ వస్తూవున్న తూర్పు ఆఫ్రికా సేనలతో సంధించాయి. తూర్పునుండి భామో వైపు ముందుకు సాగుచున్న చైనా సేనలు భామోకు 4 మైళ్లలోనుండే ఒకగ్రామాన్ని ఆక్రమించుకొనెను.

బర్మారోడులో జపానువారి ముఖ్యశిబిరము భామోకు 1 మైలుదూరంలోకి యీదినం చైనా సేనలు చేరినవి. భామో మీద తుది దెబ్బకొట్టుటకు అనువైన స్థానాలను చైనా సేనలు ఆక్రమించుకొంటున్నవని కూడా మిత్ర ప్రకటన వెలువరుచున్నది.

బర్మా పెట్టసేనల యుద్ధ చర్యలకు అత్యంత సహాయమొసగుచున్న బ్రిటిషు అమెరికన్ వైమానికులను యిక్కడకు ఇండియాలో విమాన దళాధిపతి సందిన ఏర్ మార్షల్ సర్ రిచ్చర్డు పీయర్సుగారు వెళ్లిపోతూ ఒసగిన సందేశంలో విశేషంగా ప్రశంసించిరి. అ. ప్రె.

చైనా సహాయమునకు బ్రిటను కృతజ్ఞత

లండన్, నవంబరు 15: నేడు కామన్స్ సభలో వార్డుర్య (ఇండియా పెండింగు) విదేశాంగ మంత్రిని యీ క్రింది విధముగా ప్రశ్నించెను: జనరలిస్ మోచాంకేషేకు నాయకత్వమున చైనావారు జపానును ప్రతిఘటించుటవల్ల మిత్రమండలి యుద్ధ ప్రయత్నమునకు లాభము చేకూరియుండుటచే అచ్చటి పరిస్థితుల విషయమై ఆయన ఒక ప్రకటన చేయగలడా?

ప్రభుత్వమువారి ప్రకటన

ఈడెన్ పక్షమున రిచర్డుసుగారు ఈ క్రింది సమాధాన మొసంగిరి: చైనా యుద్ధరంగ పరిస్థితుల విషయమై వివరముగా ప్రకటన చేయుటవల్ల ప్రస్తుత సమయమున యెట్టి ప్రయోజనమూ కలుగునని నేను తలపను. ఇటీవల చైరుతిచైనా యుంధలి శ్వాగ్నీరంగములో కొన్ని పరివర్తనములు జరిగినవి. ఈ పరివర్తనములను గూర్చి విచారించునప్పుడు దూరప్రాచ్యములో మన యుద్ధవ్యూహములు మొత్తం మీద యెట్లున్నవో గమనింపవలసియున్నది. 7 దీర్ఘసమస్యలమధ్యనుండి చాల నొప్పరంగములో చైనావారు జపాను నెదుర్కొని పోరాడుచున్న విషయమును గూడ గమనింపవలసియున్నది. జనరలు చాంకేషేకు నాయకత్వమున మిత్రమండలి వారి ఉద్యమమును చైనా యిదివరలో చేసినట్టియు, ముందు చేయనున్నట్టి సహాయమును నేను సంతోషపూర్వకముగా కృతజ్ఞత చెల్లించుచున్నాను.

హిట్లర్ జర్మను ముఖ్య సేనాని

బెర్నే, నవంబరు 15: హిట్లరు జప్పుపడిన సమయమున రీచ్ సంకటక బలములకు హిట్లర్ ముఖ్యసేనానిగా నియమింపబడెనని స్విస్ వార్తా పత్రిక ఒలా సూచిస్తూ తెలుపుచున్నది. కృత్రిమతులు చక్కగా తెలిసినవారని పేర్కొనుచు ఈ వార్త ప్రకటించినది.

నాగార్జునకొండ శిల్ప సంపద

1 వ పేజీ తరువాయి

రామకోటీశ్వరరావు (త్రివేణి సంపాదకుడు) శాసనసభ్యులు నాగార్జునకొండ శిల్పాలను మార్చుసూచనను ఖండిస్తూ యిట్లు ప్రకటించుచున్నారు:

ప్రజాభిప్రాయాన్ని ప్రభుత్వంవారు లక్ష్యపెట్టకపోవడం శోచనీయం. మద రాసులో జరుగు చారిత్రకమహాసభ ప్రదర్శనానికి మాత్రమే వీటిని మారుస్తున్నామని అధికార్లు యిపుడు తెల్పుట నమ్మదగినదిగాదు. అదే నిజమయితే రైరక్టరు జనరలు గుంటూరు జిల్లా ఆంధ్ర సభకు ప్రత్యుత్తరంలో యీసభ విషయమే పేర్కొనలేదేమి. ఇపుడు మరగాను శాఖ అధికారులు ప్రజాందోళన బాపుటకు యీ సాకు చెప్పుచున్నారని, అనుకోవలసి వుండును. ఇదివరకు నాగార్జునకొండనుండి కదిపిన వస్తువులు తిరిగిరాలేదు. కదిపిన వాటికి ఉన్నవాటికి జాబితాఉందా? తిరిగి వస్తాయనుట భరాసాఏమిటి? బంధువుల జీవిత విజ్ఞాన విశేషములను తెలుపు యీ ప్రాచీనవస్తుసంపదను వాటిదేశంనుండి కదపరాదని ప్రభుత్వంవారు సూచించవలసివుంది.

నాగార్జునకొండ శిల్పాలను తీసుకు పోతున్నారు

గుంటూరునుండి శ్రీ మారేమండ రామారావుగారిట్లు వ్రాయుచున్నారు.

ప్రభుత్వంవారు నాగార్జున కొండలో వురికి ఇతరవరకు అక్కడనే వుంచబడిన ఆంధ్రుల ఏకైక శిల్పసంపదను అక్కడనుంచి మరి ఎక్కడకో తీసుకు వెడతారనీ, ఈ అక్రమకార్యం చెయ్యవద్దని ఆంధ్రులంతా ప్రబలమైన ఆందోళన చెయ్యవలెననీ నేను ఇదివరలో పత్రికలద్వారా హెచ్చరించాను. ఈ విషయమై డైరెక్టరు జనరలుగారికి తీవ్రంగా వ్రాశాను. అనేక సంస్థలవారు నా కోరికను అనుసరించి తీర్మానములుచేసి నాకూ, డైరెక్టరు జనరలుగారికీ పంపారు. ఈ విషయమై కేంద్ర శాసనసభలో ఆందోళన చేయవలెనని ఆచార్య రంగాగారినీ, శ్రీ గడ్డె రంగయ్య నాయుడుగారినీ కోరాను. వారు అనిభంగా చేశారు. అక్టోబరు 23 తేదీన నాకు డైరెక్టరు జనరలుగారు జవాబు వ్రాశారు. అందులో వారు నాగార్జునకొండ శిల్పాలని కదుపుతారు. అనేమాట అబద్ధమనీ, ఆ విషయం ఏమీ నిశ్చితంకాలేదనీ, ఒకవేళ వాటిని సులభగమ్యమయిన స్థలానికి మార్చినా, నాగార్జున కొండలో కొన్ని శిల్పాలని వదిలి పెడతామనీ చెప్పి వ్రాశారు. మాచర్ల నుంచి నాగార్జునకొండకి 18 మైళ్లు కలకరరోడ్డు లేకపోవడమే ఈ ప్రభుత్వ వైఖరికి కారణం అని ఇతర వ్యవహారాల వల్ల నాకు తెలుసును. అందుచేత ఈ రోడ్డును వెంటనే వేయించి ఆంధ్రుల కృతజ్ఞతకి పాత్రులు కమ్మని గుంటూరు జిల్లాబోర్డు ప్రెసిడెంటుగారిని నేను కోరాను. వారున్నూ దయతో ఆ విషయమై ఏర్పాట్లు చేశారు. ఈ సంగతి డైరెక్టరు జనరలుగారికి తెలియజేస్తూ, ఆంధ్రప్రముఖులనీ, పరిశోధకులనీ సంప్రతించకుండా నాగార్జున కొండనుంచి శిల్పాలని కదపరాదని వ్రాశాను. ఈ శిల్పాలలో కదపదగినవి ఏవో, కానివి ఏవో చూడాలని 4, 5 తేదీలలో నేను నాగార్జునకొండకి వెళ్లాను.

కాని 8 వ తేదీ నుండి ఎవరో ఓవర్సీయరుగారు కొన్ని శిల్పాలని మాచర్లవరకు తెచ్చారని పత్రికలద్వారా తెలుస్తూది. ఈ సందర్భములో మాచల్ల పౌరుల ఆందోళన ప్రశంసనీయం. అది చాలదు. ఇప్పుడైనా ఆంధ్రులు మేలుకోవాలి. ప్రతి నగరంలో, ప్రతిగ్రామంలో, ప్రతిసంస్థలో ఆందోళన చేసి తీర్మానాలని టెలిగ్రాం ద్వారా Diector-Genral of Archaeology, New Delhi కి పంపించాలి. ఆంధ్రులు మేలుకుంటారా? చెయ్యిదాటి పోతూన్న శిల్పసంపదని దక్కించుకుంటారా?

బర్మా యుద్ధానంతర ప్రతిపత్తి

లండన్ టైమ్సు వ్యాఖ్య

లండన్, నవంబరు 15: నేటి ఉదయం లండన్ టైమ్సుపత్రిక సంపాదకీయ వ్యాసములో బర్మాయుద్ధానంతర ప్రతిపత్తి గూర్చి చర్చించెను. అరకాలములోనే బర్మాకు విముక్తి చేకూరగలదని పత్రిక ప్రకటించుచు ఆ దేశ భవిష్యత్తు విషయమై వివరంగా అధికారరీత్యా ప్రకటన చేయబడవలసియు, ఇదివరకెన్నడో యిట్టి ప్రకటన వెలువడియుండవలసినదనియు చెప్పుచున్నది. సాధ్యమైనంత త్వరలో బర్మా అధినివేశప్రతిపత్తి పొందుటకు తోడ్పడవలెను అని బ్రిటిషు ప్రభుత్వమువారు గానించియుండిన వాగ్దానమును పత్రిక జ్ఞాపకముచేయుచు, క్రిప్సు ప్రతిపాదనలకు యేమాత్రమో తొలవడు రాజ్యాంగ విధానమైనను సరే బర్మా జాతీయులకు సంతృప్తి కలిగింపదగి చెప్పవచ్చునని పత్రిక పేర్కొనెను.

నాగార్జునకొండ తెనుగుల బంగారుకొండ

తెనుగుశిల్ప మిచ్చటనే అవతరించినది. సుందరమగు తెనుగు లిపికి ప్రాకృతమగు మాతృక ఇచటనే ఉద్భవిల్లినది. శంకరుని అద్వయి తమునకు మూలకందము అంధకసంప్రదాయ మిచ్చటనే నాగార్జునుడు సృష్టించినాడు. కృష్ణవేణీమతల్లి ఉత్తరవాహినియై పారుటవల్ల ఇది కాశి అంతపుణ్యక్షేత్రమైనది. ప్రకృతి రామణీయకత కిది పుట్టినిల్లు. ఆంధ్ర శాతవాహనుల, ఇక్ష్వాకుర, సంప్రదాయములకు, ఇది ఇలవేల్పు. మహెంజదారో కిది సాదృశము. భారతీయ సంస్కృతికి, శిల్పమునకు, సంప్రదాయమునకు ఇది బీజపెట్టినది. ఇట్టి ప్రాభవము, ఇట్టి శిల్పము, ఇట్టి మహితత్వముగల తెనుగుల బంగారుకొండను వరులు తవ్వుకొని పోవుచుండ తెనుగులు గుడ్లప్పగించి చూచుకొందురా? అసంభవము. అసంభవము.

గౌతమశ్రీ

I

నాగార్జునకొండ ప్రాశస్త్యమును నాగార్జునుని ప్రతిభను తెలుపుటకు ఆ ఆదిశేషుడైన తరముకాదు. నాగార్జునకొండ ప్రకృతిరామణీయక తత్ప్రపంచమునందలి ఏకుదర ప్రాంతమునకు తీసిపోదు. ఈకొండ దాదాపు 1500 అడుగుల ఎత్తున, రెండు మూడు మైళ్ళ పొడుగున వ్యాపించి యున్నది. ఇది పెద్ద ఏకుగవలె కనిపించి కన్నుల చెదరగొట్టును. కడపటి శాతవాహన చక్రవర్తుల కాలమున దీని ఉచ్చస్థితి ఆరంభమై ఇక్ష్వాకుల కాలమున అఖండ వైభవము నందినది. అనగా క్రీ॥ వె 100 నుండి క్రీ॥ వె 300 వరకూ నాగార్జునకొండ గొప్పతనము దిగంత విశ్రాంతమైనది. శ్రీ గౌతమీపుత్ర శ్రీయజ్ఞశాతకర్ణి కాలమున మొలకలెత్తి, ఇక్ష్వాకులతో ప్రథమచక్రవర్తి వాశిష్ఠీపుత్ర శ్రీశాంతమూల మహారాజునాడు చక్కగ చిగిర్చి, మాఠరీపుత్ర శ్రీ వీరపురుషదత్త మహారాజు శాలమున కన్నుల మిరుమిరుమిట్లు గొల్పునట్లు పుష్పించి, వాశిష్ఠీపుత్ర బాహుబల శాంతిమూల మహారాజు కాలమునాటికి బ్రహ్మాండమై విరాజిలుచుండెను. ఇక వీరి ప్రాభవము తెలియవలెనన్న ఆంధ్ర పత్రికలో కవి సమ్రాట్ శ్రీ విశ్వనాథ సత్యనారాయణగారు రచించిన 'ధర్మచక్రము' చదివి తీరవలెను.

నాగార్జునుడు:

ఆంధ్రులు నాగార్జునుని పేరెన్నటికి మరువలేరు.

నాగార్జునకొండ ప్రాశస్త్యమును నాగార్జునుని ప్రతిభను తెలుపుటకు ఆ ఆదిశేషుడైన తరముకాదు. నాగార్జునకొండ ప్రకృతిరామణీయక తత్ప్రపంచమునందలి ఏకుదర ప్రాంతమునకు తీసిపోదు. ఈకొండ దాదాపు 1500 అడుగుల ఎత్తున, రెండు మూడు మైళ్ళ పొడుగున వ్యాపించి యున్నది. ఇది పెద్ద ఏకుగవలె కనిపించి కన్నుల చెదరగొట్టును. కడపటి శాతవాహన చక్రవర్తుల కాలమున దీని ఉచ్చస్థితి ఆరంభమై ఇక్ష్వాకుల కాలమున అఖండ వైభవము నందినది. అనగా క్రీ॥ వె 100 నుండి క్రీ॥ వె 300 వరకూ నాగార్జునకొండ గొప్పతనము దిగంత విశ్రాంతమైనది. శ్రీ గౌతమీపుత్ర శ్రీయజ్ఞశాతకర్ణి కాలమున మొలకలెత్తి, ఇక్ష్వాకులతో ప్రథమచక్రవర్తి వాశిష్ఠీపుత్ర శ్రీశాంతమూల మహారాజునాడు చక్కగ చిగిర్చి, మాఠరీపుత్ర శ్రీ వీరపురుషదత్త మహారాజు శాలమున కన్నుల మిరుమిరుమిట్లు గొల్పునట్లు పుష్పించి, వాశిష్ఠీపుత్ర బాహుబల శాంతిమూల మహారాజు కాలమునాటికి బ్రహ్మాండమై విరాజిలుచుండెను. ఇక వీరి ప్రాభవము తెలియవలెనన్న ఆంధ్ర పత్రికలో కవి సమ్రాట్ శ్రీ విశ్వనాథ సత్యనారాయణగారు రచించిన 'ధర్మచక్రము' చదివి తీరవలెను.

నాగార్జునుడు:

ఆంధ్రులు నాగార్జునుని పేరెన్నటికి మరువలేరు.

క్రీ॥ వె 120 నుండి 180 వరకు లేక 200 వరకు శ్రీ గౌతమపుత్ర శ్రీయజ్ఞ శాతకర్ణి కాలమున నాగార్జునుడు విలసిల్లెనని చరిత్రకారులు తెలుపుచున్నారు. ఇకడు 80 ఏండ్లు ప్రతికియుండవచ్చు. ప్రఖ్యాత బౌద్ధసన్యాసి. మహాయాన సంప్రదాయసుడు. శంకరులఅద్వయితమునకు మూలకందమైన అంధక సంప్రదాయమునకు జనకుడు. అంధకస్తూపము, అంధకశిల్పము అంధక సంప్రదాయము అనశ్వరమైనవి. అంధక సంప్రదాయ కారణముగనే శ్రీ మహావిష్ణువుయొక్క దశావతారములలో బుద్ధావతారము ఒకటిగా పేర్కొను భాగ్యము కలిగినది. భారత సంస్కృతికి ఆంధ్రులు పెట్టినభిక్ష ఇది. ఆంధ్రవిజ్ఞానము, ఆంధ్ర శిల్పము ఆంధ్రసంస్కృతి ఆంధ్రులభావ ఆంధ్రుల సర్వస్వము అమరావతి నాగార్జునకొండలద్దనే తలయెత్తి, జగద్విఖ్యాతి గాంచినవి. నిజముగా ఇవి తెనుగుల బంగారు కొండలు. అమరావతి తవ్వుకొని పోనే పోయినాకు. మన పుణ్యమా అని ధరణికోట దిబ్బనమటుకు తవ్వుకుపోలేదు. అమరావతికొండ పోనేపోయినది. నాగార్జునకొండనైనా మనకు దక్కనివ్వరా? మన అమూల్య శిల్పసంపదను మనకుగాకుండా చేసి, మనకు గోతులు చూపించు వరకు మనము గుడ్లు వప్పజెప్పి వూరుకొందునూ? అది అసంభవము. అతి అసంభవము.

శ్రీ జయప్రకాష్‌గారి డిటెన్షను

భారత ఎసెంబ్లీలో సహోంమెంబరు ప్రకటన

న్యూఢిల్లీ, నవంబరు 16: శ్రీ జయప్రకాశ నారాయన్ డా॥ రామ్‌మనోహర్‌లోహియాగారల డిటెన్షను విషయమై నేను భారతశాసనసభలో చాలా ప్రశ్నలకు సమాధాన మొసగుచు హోంమెంబరు యిటు చెప్పెను:

వీరు ఒకటవ తరగతి సెక్యూరిటీ ఖైదీలుగా చూడబడుచున్నారు. వారి ఆరోగ్యము దిన్యాగావున్నది ఒంటరి కొట్లలోగాని, భూమిక్రిందనున్న కొట్లలోగాని వారి నుంచలేదు. జయప్రకాశ్ నారాయణగారిని విచారణకు తెచ్చినయెడల న్యాయవాదుల సహాయముపొందుట కాయనకు అవకాశ మొసంగబడును. (అ. ప్రె.)

"విదుదలై" సంపాదకుని అరెస్టు బెయిలు

మదరాసు, నవంబరు 15: జాతీయయుద్ధరంగప్రచారం చేస్తూ ఉన్న 'విదుదలై' పత్రిక సంపాదకుడు విజయతుంగా గానాయ ద్రవ్యాపహరణ నేరమునకై యీ దినం అరెస్టు చేయబడి తర్వాత బెయిలుపై విడుదలయినారు.

ఉద్యోగుల మార్పులు

జె. ఎఫ్. సి. రయినాల్డ్సుగారు కమ్యూనికేషన్సుబోర్డు సభ్యులుగ నియమింపబడిరి.

న్యా॥ బి. సోమయ్యగారు నవంబరు 25 వరకు సెలవొసంగబడిరి.

ఎస్. ఇ. ఎస్. రాఘవాచారిగారు పి॥ గోదావరి తాసిల్దారు అనుటనే కిస్టిరంట్రరుగ నియమింపబడిరి.

హెచ్. ఆర్. పరోత్తమరావుగారు, కడపజిల్లాబోర్డు ఇంజనీరు 1 నెల సెలవొసంగబడిరి.

సబర్బన్ జిల్లాల్ డైరెక్టరుగారి వద్ద పర్సనలు అసిస్టెంటు పి. అయిప్పారుగారు 1 నెల సెలవొసంగబడిరి. వారి స్థానానికి గోవిందరాజులుగారు నియమింపబడిరి.

కెప్టను వి. దక్షిణామూర్తిగారు అనంతపురం జిల్లా దర్శనుగ నియమింపబడిరి.

పంచాయతీ బోర్డులు

నెల్లూరు తాలూకాలో కొండాపాలెం పంచాయతీబోర్డు అధ్యక్షుని ప్రభుత్వంవారు తొలగించిరి.

మదాసు స్త్రీలకళాశాల

10 లక్షలదానం ఎతిరాజుగారిది

మదరాసు, నవంబరు 15: ఎగ్మూరులో స్త్రీల కళాశాల నిర్మాణమునకు రూ. 10 లక్షలు దానం చేసినది వి. ఎల్. ఎతిరాజుగారు, మదరాసు పట్టణ ప్రాసిక్యూటరు అని న్యా॥ చంద్రశేఖరయ్యగారు ఉ. ఆర్కాడు జిల్లా సభ సభలో తెలిపిరి. ఎతిరాజుగారు యీరాష్ట్రీయుడనగ, స్వగత జిల్లాయగు ఉత్తర ఆర్కాడు నగరమే తెల్పెనని.

మదరాసులోనున్న ఉత్తర ఆర్కాడు జిల్లావాసుల సంఘమునకు అధ్యక్షులగ న్యా॥ సోమయ్యగారును, న్యా॥ చంద్రశేఖరయ్యగారు, ఎతిరాజుగార్లు ఉపాధ్యక్షులగను ఎన్నుకోబడిరి.

అనంతపురంజిల్లా నిర్మాణ కార్యక్రమం

అనంతపురం, నవంబరు 15: అనంతపురం జిల్లాలో కాంగ్రెసు నిర్మాణ కార్యక్రమము సాగించుటకు జిల్లాకమిటీని ఏర్పాటుచేయుటకు కల్లూరి సుబ్బారావుగారు 31 వ తేదీన ఒక సమావేశమును జరుపఏర్పాటు చేయుచున్నారు.

వర్షాలో పేరికు విద్యాశిక్షణము పొందుటకు మదరాసు నుండి 6 గురు అభ్యర్థులు 14 వ తేదీ ఉదయము వెళిరి. మరి నల్లురు వెడలనున్నారు.

ప॥గో॥ జిల్లాలో నిర్మాణ కార్యక్రమము

ప్రత్యేక సంఘస్థాపన

నిడదవోలు, నవంబరు 14: నేన్న మధ్యాహ్నము నిడదవోలులో రాష్ట్ర కాంగ్రెసు నాయకుల ఆదేశానుసారము, ప. గో. జిల్లా నిర్మాణ కార్యక్రమ కాంగ్రెసుసంఘము ఏర్పడి జిల్లాకమిటీ, తాలూకాసంఘాలు ఏర్పడెను. సమావేశమునకు జిల్లాలోని కాంగ్రెసు సేవకులు సుమారు 150 మంది వచ్చిరి. తంజావూరు జైలు నుంచి అప్పుడే విడుదలైన శ్రీ కొప్పులి గోపాలరావుగారుకూడా సభకు వచ్చి, చర్చలలో పాల్గొనిరి. సభలో కమ్యూనిస్టులకు, రాయిస్టులకు తావులేదని సమావేశ కర్త శ్రీ కొమ్మారెడ్డి సూర్యనారాయణ మూర్తిగారు స్పష్టముగా చెప్పుటచే వచ్చిన కొద్దిమంది కమ్యూనిస్టులు సభను వదలి వెళ్లిపోయిరి.

తాలూకా ఒక్కంటికిరు గురు సభ్యులు చొ॥న జిల్లాసంఘానికి మొత్తం 50 మంది సభ్యులు ఉండుటకున్నూ, యిందులో పట్టణ సంఘములన్న ఏలూరు, నర్సాపురం, పాలకొల్లు, అత్తిలి, పెనుగొండ, భీమవరం, తణుకులకున్ను విద్యార్థికాంగ్రెసు, యువజనకాంగ్రెసు, రైతుకాంగ్రెసు సంఘాలకు ఒక్కొక్క సభ్యుని ఎన్నుకొనుటకున్నూ నిర్ణయించిరి.

రాష్ట్ర సంఘానికి ఈ అయిదుగురు సభ్యులను ఎన్నుకొనిరి శ్రీ వీరమాచనేని వెంకటనారాయణ, గడా రఘునాయకులు, దంతులూరి రామరాజు, బేతిరెడ్డి సత్యనారాయణరెడ్డి, కొమ్మారెడ్డి సూర్యనారాయణగార్లను ఎన్నుకొనిరి.

జిల్లా సంఘ కార్యనిర్వాహక ఎన్నికలు జరిగి శ్రీ పోమూరి వేంకటరాజుగారిని జిల్లా కాంగ్రెసు సంఘ అధ్యక్షులుగా ఎన్నుకొనిరి. శ్రీ గడా రఘునాయకులు కార్యదర్శి, శ్రీ చేకూరి అచ్యుతరామరాజు, గరికిపాటి జోగయ్యశర్మగారు సహాయకార్యదర్శులుగను, శ్రీ గద్దే విష్ణుమూర్తిగారు జిల్లా అగ్రనైజరుగాను, శ్రీ కొమ్మారెడ్డి సూర్యనారాయణమూర్తిగారు కోశాధికారిగను ఎన్నుకొనబడిరి. తాలూకాల వారీగా 11 గురు సభ్యులను ఎన్నుకొనిరి.

మహాత్మాగాంధీ నాయకత్వమునకు విశ్వాసమును ప్రకటించి, వారు ఉపవాసమును చేయవద్దని విజ్ఞప్తి చేసిరి.

రాయలసీమ రైతులస్థితి

రైతునాయకుల ప్రకటన

రాయలసీమలో పర్యటనం చేసివచ్చిన ఆంధ్రరాష్ట్ర రైతు సంఘం అధ్యక్షులు శ్రీ గొర్రెపాటి వెంకటసుబ్బయ్య, శ్రీ రామకుమార వర్మలు ఈ క్రింది రిపోర్టును ప్రచురించుచున్నారు:

నిడుబ్రోలు, నవంబరు 13: రాయలసీమ అంతా కొండలమయం. కడప, కర్నూలు కాల్వలక్రిందతప్పితే మిగతా భూమిలో హెచ్చుభాగం మెట్టపైరులే. అక్కడక్కడ వర్షాధారంపై నిండే చెరువులక్రింద సేద్యంగూడవుంది. నూతుల వ్యవసాయమునకుగూడ రాయలసీమ ప్రసిద్ధి.

మాగాణిపంటల స్థితి:

ఈసంవత్సరం సకాలంలో వర్షాలు లేనందున చెరువులు నిండలేదు. కావున కొన్ని చెరువులక్రింద కొన్ని భూములు నాట్లుకాలేదు. నాట్లుపడిన భూములు గూడ చాలాభాగం నీరులేక యెండిపోయినాయి. శింగమల్ చెరువుక్రింద షుమారు మూడువేల యకరాలు నీరులేక పైరులు యెండిపోయినవి. ఇటీవల కురిసిన వర్షాలవల్ల చెరువులు నిండినా, పైరులు వాడిపోయినందున ఫలితం ప్రోత్సాహకరంగా వుండజాలదు.

మెట్టపంటలు:

ఆహారపంటలలో ముఖ్యమైనవి జొన్న గంటెలు, కొర్ర, సజ్జలు, కందులు. కొన్నిచోట్ల అతివృష్టివల్ల, మరికొన్నిచోట్ల అనావృష్టివల్ల ముంగారుపంట యీ సంవత్సరం విపరీతంగా నష్టపడ్డింది. కర్నూలు, బళ్లారి జిల్లాలయందంతటనూ అనంతపూరు, కడపజిల్లాలలో చాలాభాగంలోని పైరులు మాత్రమే విత్తనపుగింజలయినా మళ్లుతాయా అనే సందేహంగా వుంది. ఇక వ్యాపారపంటలలో వేరుశనగ తెగుళ్లవల్ల బాగా నాశనమైంది.

రాయలసీమ రైతులస్థితి యీవిధంగా వుంటే ప్రభుత్వం నిర్బంధధాన్యసేకరణ విధానం చేరుతో 10 యకరాలకు పైగా భూవసతిగల రైతులు, విధిగా యకరాకు ½ మణుగున తగ్గరనుంచి ధాన్యమివ్వవలన్నది.

జలాధారం లేని మెట్టభూమి సాగుచేయడానికి వ్యవసాయ ఖర్చులక్రింద యకరాకు 5½ మణుగులు (రు 82 లు) అవుతుంది. ఒకయకరంలోపండు జొన్నలవల్ల నైతే రు 33, లు కొర్రలవల్లనైతే రు 20లు మాత్రమే వస్తుంది. అసలు యీ జిల్లాలో ఒకజత యెద్దులకు 30 యకరాలయినా వుంటేనేగాని వ్యవసాయంచేయ వీలులేదు. యింతకు తక్కువ భూవసతిగలరైతులు తమభూముల కౌలుకుయిచ్చుకోవాలి. పైగా 30 యకరాల రైతులకు ఆభూమిలో పండే పంట, అతని కుటుంబపోషణకు, వ్యవసాయఖర్చులకే చాలదు. కనక 30 యకరాలు, అంతకులోపుగల రైతులకు యీ నిర్బంధధాన్యసేకరణ చట్టము వర్తింపకుండా చేయడం అవసరం.

ఇక మాగాణిసేద్యం చేయడానికి రెండు పంటలకు వ్యవసాయ ఖర్చుల క్రింద యకరాకు రు 100 లు, ఎరువులకు రు 100 లు, శిస్తు నీటితీరువ కలిపి రు 16 లు, యెద్దుల దాణాఖర్చులకు రు 15 లు, మొత్తం రు 231 లు, ఖర్చు అవుతుంది. రెండు పంటల ఫలసాయం యెంత అధికంగా అంచనా వేసుకున్నా సగటున యకరాకు రు 200 లకు మించదు.

ఆహారపంటల వుత్పత్తివల్ల వచ్చే నష్టాన్నుంచి కోలుకోడానికిగాను వ్యాపారపంటలు ప్రత్తి, వేరుశనగ వేస్తున్నారు. కాని యీ యేడు తెగుళ్లవల్ల వేరుశనగ నాశనమైపోయింది. ప్రత్తిధర విపరీతంగా తగ్గిపోయింది.

సగటున ఒక యకరాకు ప్రత్తి ½ కంట్లా అంటే 30 మణుగులు (22½ కు. విత్తనాలు, 7½ మణుగుల దూది) పండుతుంది. యకరంలో పండే ప్రత్తి యీ నాడు మిల్లుదారులు రూ 70 కొని గింజలు దూది విడదీసి, దూదిని రూ 60 లకు, విత్తనాలను రూ 45 లకు అమ్ముతూ, ఒక్కయెకరం పంటలో రూ 85 లు లాభంతీస్తున్నారు. ఈవిధంగా దూది ధర తగ్గి విత్తనాలధర హెచ్చినందువల్ల పశువు కొరకు విత్తనాలు కొనవలసిన రైతులే అధికంగా దెబ్బతిన్నారు.

నూలు ధరకనుగుణ్యంగా దూదికి కనీసధరను నిర్ణయించి ప్రత్తి విత్తులధర రైతులకందుబాటులో వుండునట్లుతగ్గిస్తూ కంట్రోలుచేసి ప్రత్తి వుత్పత్తి దార్ల రక్షణకు పూనుకోవలసి వున్నది.

నూతన ప్రాజెక్టులు నిర్మించాలి

తుంగభద్ర, పెన్నారు, కుముద్వతి, పెరూరు, గడికోట, భైరవానితిప్ప మున్నగు ప్రాజెక్టులు నిర్మించటం వృథాగా పోయే కొండవాగులకు అడ్డుగట్టలు పోసి ఆ నీటిని చెరువులకు మళ్లించటం జరిగితే రాయలసీమ అంతా సస్యశ్యామలమై ఆహారం విషయంలో స్వయంసమృద్ధం కాగలదు.

అనంతపూరు, కడప, కర్నూలుజిల్లాలలో (రాయలసీమ అంతటా అనవచ్చు) గొర్రెలపెంపకం మీదనే జీవనాధారంగల గొల్లకుటుంబాలు విశేషంగా వున్నాయి. వీరిమీద గూడ ప్రభుత్వం సీతకన్ను వేస్తున్నది. గొర్రె 1 కి రు 1-0-0 పన్నువసూలు చేయాలనే ఆలోచన చేస్తూ వున్నదనీ, లెక్కలు గూడ తయారు చేస్తున్నారని తెలుస్తవుంది.

సామాన్యరైతులు పశువులను పోషించుగోలేని స్థితిలో వున్నారు. గడ్డిలేక కేవలం జొన్నచొప్ప వేస్తున్నారు దీన్తో మందబయళ్లు లేవనే ఆనాలి వున్నచోట్ల గూడ యీ సంవత్సరం మేత పట్టలేదు. కొండలప్రక్కన వున్న గ్రామాలలో తప్ప మిగతా ప్రాంతాలలో పశుపోషణ అత్యంత కష్టదాయకంగా వుంది. యీ నాడు నూటికి 30 మంది రైతులకే పశువులున్నాయి.

ఏయేటి కాయేడు ఒంగోలు, మైసూరులనుంచి యెద్దుల దిగుమతి చేసుకునే వారు యీ యేడు దాన్ని గూడ నిషేధించినందున వ్యవసాయానికి యెద్దులు లేవు.

విద్య - ఆరోగ్యం

రాయలసీమలో ప్రసూతి వైద్యాలకూలుగాని, పశువైద్యశాలలు గాని లేవు డబ్బుగల వాళ్లకు కాస్తో కూస్తో సహాయం లభిస్తున్నా, పేదప్రజలకు వైద్యసహాయం అందుబాటులో లేకుండా వుంది. ఇక విద్యావిషయములో ప్రాథమికవిద్య గూడ తక్కువే. అయిదు జిల్లాలకు కలిపి రెండు కళాశాలలు మాత్రం వున్నాయి. వాటిలో సీట్లు లేక ఎంతో మంది చదువు మానుకోవలసివస్తున్నది.

కావున ప్రభుత్వం రాయలసీమలో యీ క్రింద పనులు వెంటనే జేయాలి 30 యకరాలు అంతకులోపుగల రైతులను నిర్బంధ ధాన్యసేకరణనుండి మినహాయించాలి. ప్రత్తికనీసధర నిర్ణయిస్తూ, పత్తివిత్తులధర రైతుల కందుబాటులో నుండునట్లు తగ్గించి కట్రోలు చేయాలి వేరుశనగనూనె, విత్తనపు చెక్కర్కరకు ధరలు తగ్గవలసినే కనీసధరలు నిర్ణయించాలి. నూతన యిరిగేషన్ ప్రాజెక్టులు నిర్మించాలి. గొర్రెపై పన్నుతగ్గించే ఆలోచన విరమించాలి. రాయలసీమలో పశువైద్యశాలలు స్థాపించి పేదప్రజలకు పనులు కల్పించాలి.

తండ్రి ఆస్తిలో కూతురికి సమానభాగం

ఆంధ్రమహిళాసభ తీర్మానాలు

గుంటూరు, నవంబరు 13: 16 వ ఆంధ్రమహిళాసభవారు స్త్రీల అభివృద్ధికి అనేక తీర్మానాలు చేసినారు. హిందూలా కోడ్ విషయములో ఈ దిగువ తీర్మానాలను ఏకగ్రీవముగా చేసినారు.

1. ఆస్తికి తండ్రిని సర్వాధికారిగా చేయరాదు.

2 తండ్రి ఆస్తికి కొమాస్థూ కూతుళ్లూ సమానభాగస్తులుగా ఉండవలెను.

3 బౌరసత్వపద్ధతి స్త్రీపురుష భేదము లేకుండా సమానసంబంధుత్వాన్ని అనుసరించి ఉండవలెను. అనగా ఏకగర్భసంజాతులైన స్త్రీ పురుషులు ఒక ఆస్తికి సమాన భాగస్వాములుగానూ, ఏకకాల బౌరసులుగానూ ఉండవలెను.

4. మామగారు తీనించి ఉండగా చనిపోయిన కొమారుడి భార్యకుగానీ మనుమడి భార్యకుగానీ భాగము ఇవ్వవలసినదే తప్ప మనోవృత్తి ఇవ్వడము పనికి రాదు. దేశముఘచట్టము ప్రకారము వితంతువులకు ఏర్పడ్డ భాగములు రద్దుచేయరాదు.

(5) హిందూలా పరిరక్షణచట్టము ప్రకారము బౌరసత్వపు హక్కులు వ్యవసాయపు భూములకుకూడా వర్తించేట్లు చేయవలెను.

నర్సుల ఆవశ్యకత

దేశములో నర్సులు చాలా తక్కువగా ఉన్నందువల్లనన్నూ, ఈవృత్తి కేవల గౌరవప్రదమయినదే కాకుండా సంఘసేవ అయినందువల్లనున్నూ స్త్రీలు ఎక్కువ మంది నర్సులుగా చేరవలె నని సభవారు తీర్మానించినారు.

ఎలిమెంటరీ టీచర్ల అలవెన్సులు

నిడదవోలు, నవంబరు 13: నిన్నటి దినం ఆంధ్రరాష్ట్ర టీచర్ మేనేజర్స్ ఫెడరేషన్‌వారి కార్యవర్గ సమావేశము ఎలిమెంటరీ టీచర్స్ ఫెడరేషన్‌వారిసమావేశమూ జరిగింది. రెండుసంఘాలనూ ఏకము చేసేసమయము చర్చించినారు. ఆంధ్రరాష్ట్ర టీచర్ మేనేజర్స్ ఫెడరేషన్ వారి జనరల్ బాడీ సమావేశము సామర్లకోటలో డిశెంబరు మాసములో జరుగుతుంది అప్పుడు ఈ విషయము నిర్ధారణ చేయడానికి ఏర్పాటు చేసుకొన్నారు. ఈ కింది తీర్మానాలు చేసినారు.

గవర్నమెంటు ఉద్యోగస్థులతో సమానమయిన యుద్ధపు అలవెన్సులను ఎలిమెంటరీ టీచర్లకు కూడా ఇవ్వవలెను. (2) స్కూలు ఫుట్‌బోర్డు ప్రిపోయి హయ్యర్‌గ్రేడ్ ట్రయినింగ్ అయిన ఉపాధ్యాయులకు ప్రయివేటుగా సెకండరీ గ్రేడ్ ట్రెయినింగ్‌కు వెళ్లడానికి అనుమతి ఇవ్వవలెను.

నీటి ప్రమాదము

ఎలమంచిలి, నవంబరు 13: శ్రీమతి కందాళ సుందరమ్మ, ఆమెసోదరి విశ్వనాథ మహాలక్ష్మి అను యిద్దరు బ్రాహ్మణ స్త్రీలు నేటి ఉదయం కార్తికస్నానములు చేయుటకుగాను పుమ్మాయిరుండు అనే చెరువుకు వెళ్లిరి. ముందు ఒక ఆమె మెట్ల ప్రక్కనున్న గోతిలోనికి కాలుజారి పడిపోవగా, రెండవ ఆమె సహాయము చేయుటకుగాను చేయి చాచగా ఆమెయును గూడ జారి వుభయులును మృత్యువాతనుబడిరి. శవములను రేటిపైకి తీసినపిమ్మట పంచాయితీ జరిగి దహనము చేసిరి.

కీ॥ శే॥ మోచర్ల హనుమంతరావు

నిడదవోలు, నవంబరు 13: ఆంధ్రదేశంలోని సుప్రసిద్ధగ్రంథకర్తలలో ఒకరైన శ్రీ మోచర్ల హనుమంతరావుగారు ఈనెల 5 వ తేదీ రాత్రి టైఫాయిడ్ జ్వరముచే చనిపోయిరి. వీరు హనుమద్రామాయణమును 18 వేల పద్యములతో రచించిరి. కొంతకాలము "ఉదయలక్ష్మి" పత్రిక స్థాపించి, సంపాదకులుగా నుండిరి. వీరి కాపురస్థలము కాకినాడ.

15 వ ఆంధ్ర రాష్ట్ర హిందీ మహాసభలు

పైథాని బోపు డిశంబరు ఆఖరు వారంలో పశ్చిమ గోదావరి జిల్లా పెనుగొండ గ్రామంలో జరుగనున్నది. శ్రీ బెజవాడ గోపాలరెడ్డిగారు మహాసభాధ్యక్షులుగా ఎన్నుకొనబడినారు

రాజమహేంద్రవరము

నవంబరు 11: కీ॥ శే॥ మనోకవి కాళ్లకూరి హనుమంతరావుగారి ద్వితీయ పుత్రిక శ్రీమతి ఇందిరాదేవికిని, ఏలూరు కాపురస్థులగు శ్రీ నిమ్మకవి చిత్రాంజనారికిని, 8 వ తేదిన, రాజమహేంద్రవరములో వివాహము జరిగెను.

కీ॥ శే॥ గురజాడ అప్పారావుపంతులు గారి మనుమరాలగు, గురజాడ రామదాసుపంతులుగారి ద్వితీయ పుత్రికయగు శ్రీమతి శేషమ్మకును, "కళకేళి" పత్రికా సంపాదకులగు శ్రీ బోడపాటి రామలింగంగారి ద్వితీయపుత్రుడు శ్రీ శ్రీరామచంద్రమూర్తికిని నవంబరు 11 వ తేదిని, రాజమహేంద్రవరములో వివాహము జరిగెను. (స్వ. వి)

రాష్ట్రవార్తలు

(మావిలేఖరుల వద్దనుండి)

తాడేపల్లిగూడెం

నవంబరు 10: పశ్చిమ గోదావరిజిల్లా మోటారు లేబర్ ఇన్‌స్పెక్టరు శ్రీ పి. ఆర్. యస్. మణిగారు సాలూరు ట్రాన్స్‌పోర్టు అసిస్టెంటు ఆఫీసరుగా బదిలీ కాబడిన సందర్భమున వారి గౌరవార్థము, తాడేపల్లిగూడెం బస్సు యజమానుల యూనియను సంఘమువారు విందొసగిరి.

మదనపల్లి

నవంబరు 11: మదనపల్లి న్యాయవాది సంఘమువారు నేడు డబ్ల్యు. ఓ. న్యూశామ్ (జిల్లా సెషన్సుకోర్టుజడ్జి) గారికి మదనపల్లి కోర్టుహాలులో ఉపాహారవిందొసంగిరి. పట్టణములో ప్రముఖులుకూడా ఆహ్వానితులై వచ్చియుండిరి. సంఘాధ్యక్షులైన శ్రీ సి. రామిరెడ్డిగారు న్యూశామ్‌గారిని ప్రశంసించుచు మాట్లాడిరి.

నెల్లూరు

నవంబరు 10: ఆంధ్రదేశమున అనేక పట్టణములలో గొప్ప సన్మానముల నందిన శ్రీ నోళుల అప్పారాయ పండితులవారిచే పురమందిరమున రామాయణ కాలక్షేపములు జరుపబడుచున్నవి. పురవాసులు వీరిని సన్మానించుటకు శ్రీ దురభ్ర సుబ్రహ్మణ్యశర్మగారి అధ్యక్షతను సభ జరిపిరి. ఆ సభలో ముద్గళ న్యాయవాదులు ఒక్కొక్కరు రు 116 లు చొప్పున, వీరికి సమర్పించిరి.

కాకినాడ

నవంబరు 8: శ్రీ కొమరాజు హనుమంతరావుగారి రెండవ కుమారుడు యోగానంద్ బి. ఏ. కున్ను కాకినాడ అనాథశరణాలయములో హరిజన బాలిక కమలకున్ను ఆదివారంనాడు సివిల్ మేరేజి ఆక్టు ననుసరించి వివాహం జరిగెను.

పిఠాపురం

నవంబరు 13: కరువుభత్యం హెచ్చించాలని ప్రాథమిక పాఠశాలల ఉపాధ్యాయులు పెట్టుకున్న మహజరు విషయం ప్రభుత్వానికి తెలుపబడినదనీ, వారి ఉత్తరువులు త్వరలోనే రావచ్చుననీ స్థానిక మునిసిపల్ స్పెషల్ ఆఫీసరు వల్ల తెలిసింది.

మార్కాపురం

నవంబరు 12: శ్రీ సచ్చిదానంద, శ్రీ ఉల్లికల్లు జె. జి. వంజంశేశ్వరస్వాములవారు అనేక ప్రసిద్ధక్షేత్రాలు తీర్థయాత్ర చేసి తిరిగి వచ్చి శ్రీ బాలాత్రిపురసుందరీదేవి తెప్ప ఉత్సవము చేయించి గ్రామోద్యోగుల సాయముతో అన్నదానము చేసినారు.

రాజమండ్రి

నవంబరు 9: రాజమహేంద్రవరగౌతమీ జీవకారుణ్యసంఘమువారు 1941 అక్టోబరులో 8882 మందికి అన్నదానమును చేసిరి; 49082 మందికి అంబులిపోసిరి; 533 అనాథరోగులకు చికిత్స చేయించిరి. 5 గురకు అనాథప్రేత సంస్కారమును గావించిరి. ప్రజలవలన అక్టోబరు నెలలో 1038-6-6 వసూలయినవి. అక్టోబరులో 925-10-6 ఖర్చు అయినది.

నంబూరు

నవంబరు 10: నంబూరు గ్రామంలో నూతనముగా నిర్మింపబడిన 'విజ్ఞానగ్రంథనిలయము' భవన ప్రారంభోత్సవము గావింపబడెను. శ్రీయుత భీమరెడ్డి వెంకటప్పారెడ్డిగారు అధ్యక్షత వహించిరి. గుంటూరు మండలగ్రంథాలయసంఘ కార్యదర్శియగు శ్రీ కస్తూరి కుటుంబరావుగారు ప్రారంభించిరి. కన్నెగంటి ప్రభృతులు గావించారి. అరునుళ్ల వెంకటసుబ్బారెడ్డిగార్లు ఉపన్యసించిరి. కార్యక్రమమునకు 9 మంది సభ్యుల ఎన్నికతో సభ ముగింపబడెను.

చీరాల

నవం 13: డా॥ జంధ్యాల పున్నయ్యగారి అధ్యక్షతను స్థానిక ఆయుర్వేదవైద్యులు సమావేశము అయి మద్రాసు ఇండియన్ వైద్యపాఠశాల ప్రిన్సిపాల్ పి. కృష్ణారావుగారు స్వర్గస్థులయి నందున వారి కుటుంబము వారికి సానుభూతిని తెలియజేస్తూ తీర్మానము చేసినారు.

పేరాల పంచాయతీబోర్డువారు కొత్తగా శిశుపోషణాలయం ఏర్పాటు చేయడానికి తీర్మానించినారు.

పెద్దాపురం

నవం 12: మిషన్ హైస్కూలులోమిలిటరీ చాప్లిన్ కాన్సిడోర అధ్యక్షతను "పేరంట్సుడే" సమావేశము అయింది. హెడ్‌మాష్టరు డేయల్‌గారు తలిదండ్రులు విద్యార్థుల అభివృద్ధికి తోడుపడి నందుకు అభినందించినారు. జిల్లా మునసబు శ్రీ కృష్ణారావుగారు మాట్లాడుతూ తలిదండ్రులు తమ పిల్లల చదువు సంధ్యలను గురించి ప్రతిమాసమూ ఉత్తరాలు వ్రాసి తెలుసుకొనుచూ ఉండవలెను అంచిదనీ, అట్లు చేస్తే వాళ్లు బాగుపడుతారనీ చెప్పినారు. విద్యార్థుల నాటక ప్రదర్శనాలతో సభ సమాప్తమయింది.

రైతుల మతస్వీకార ప్రయత్నభగ్నము

నూజివీడు, నవంబరు 15: నూజివీడుకు సమీపములోనున్న బూరుగు గూడెములో భూమిసిస్తు రేటు పెంపకమువల్ల రైతులకు ముఖాసాదార్లకు 7 సం॥ నుండి తగాదాలు జరుగుచున్నవి. ఈ తగాదాలను పురస్కరించుకొని చాల ద్వేషములు పెరిగి వ్యాజ్యములు దెబ్బలాటలు సివిలు క్రిమినల్ కేసులు అనేకము జరిగినవి.

చాలమంది రైతులు తమ యాస్తిపాస్తులను గోల్పోయిరి. అనేకమంది రక్షణలేక అల్లాడిపోవుచుండిరి. ధైర్యముచెడి యన్ని విధముల నిస్పృహ కలుగజొచ్చినది. ఈ సమయములో క్రైస్తవ ఫాదరీలు వారి చెంత కేగి మతములోనికి వచ్చినచో నన్ని విధముల వారి కండగా నిలచి మొఖాసాదారులు పెట్టు బాధలనుండి రక్షింతుమని భ్రాంతి కల్పింపసాగిరి.

రైతులు భ్రాంతిచెంది మతస్వీకారము నంగీకరించిరి మతస్వీకారమున కన్నియు సిద్ధమాయెను.

ఈసంగతి నూజివీడులో తెలిసినది. ఏబదిమంది విద్యార్థులు ఎనిమిదిమంది ఉపాధ్యాయులు చాలమంది పౌరులు బయలుదేరి 11 వ తేదీ రాత్రి బూరుగుగూడెం ప్రవేశించిరి. ఆరాత్రినుండి తెల్లవారిన సాయంకాలమువరకు రైతులనందరను సమావేశపరచి హిందూమతమును విడ్రించరాదని మరొకమతము పుచ్చుకొన్నను న్యాయశాస్త్రమునుమాత్రము మారదనియు మొఖాసాదారులవలన తమకు కల్గుచున్న కష్టములను మధ్యవర్తులచే చెప్పించి నివారింతుమని చెప్పిరి. మతస్వీకారప్రయత్నము నంతటితో మాన్పించిరి. చివరకు రైతులును మొఖాసాదారులనుకూడ తమ తరఫున పెద్దమనుష్యుల నేర్పాటుచేసి వారి మధ్యవర్తిత్వ నిర్ణయమును అంగీకరించుటకు ఒప్పుకొనిరి.

పిఠాపురంలో గవర్నరుగారికి సన్మానం

పెద్దాపురం, నవంబరు 16: మద్రాసు గవర్నరుగారు సతీమణితో సహా యీనెల 15 తేదీ ఉదయం పిఠాపురము విచ్చేసిరి. బి. అంకయ్యగారిని గవర్నరుగారికి కలెక్టరుగారు ఎత్తకటరచిరి.

అచటినుండి వేటపిశారుకు సమీపంలోనున్న అరణ్యానికి గవర్నరుగారు మోటారుమీద వెళ్లిరి. నాటి సాయంకాలం బహిరంగసభలో గవర్నరుగారు ఉపన్యసించారు. ఆ సభకు అధ్యక్షతవహించిన సీతారామయ్యగారు గవర్నరుగారికి స్వాగత పత్రమును చదివి సమర్పించిరి. యుద్ధ కమిటీ రిపోర్టును రామలింగ మొదలియారుగారు సభలో చదివిరి. యుద్ధనిధికి రూ 86,081 లు వసూలైనవని సభలో ప్రకటింపబడెను. ప్రస్తుత యుద్ధపరిస్థితిని వివరిస్తూ జిల్లా అగ్రనైజరు సత్యనారాయణరాజుగారు ఉపన్యసించారు. గవర్నరుగారు బహిరంగసభలో ఉపన్యసిస్తు, యుద్ధ కృషికి ప్రజలందరూ, ఎక్కువగా తోడ్పడవలెననిరి.

ఇటలీలో మిత్రపురోగమనం

లండను, నవంబరు 15: ఇటలీలో యుద్ధం చేస్తూఉన్న మిత్రబలాలు పోర్లి పశ్చిమాన కొత్తగా మాన్‌టోను నదిని దాటి మరికొంత ప్రదేశం స్వాధీనపరచుకొన్నవి. బోలోనా రస్తాలో మరోముఖ్య పట్టానికి 6 మైళ్లలో యిపుడు మనసేనలున్నాయి అపిసైన్సు దిగువన యింకో గ్రామంనుంచి జర్మనులను బ్రిటిషుసేనలు వెడలగొట్టారు.

(రాయిటరు)

మదరాసు ధరలు

మదరాసు, నవంబరు 16:

వేరుసెనగ: (531 పౌ॥ బా॥ 1 కి ఎక్సు కోస్తా గిడ్డంగుల) గ్రౌత్తరకం మెషిన్‌పప్పు డిలివరీ ఆపీసు వెం 62-0-0 62-8-0 వేరు సెనగ మానె (ఇంగ్లీషు కాండి 500 పౌను గంది) 1 కి వెత్తుర కం స్టాకులేదు ఎక్సుపెల్లర్ సేల్స్ టాక్సుతో సహా 165-0-0 కొబ్బరి కాయలు (సిలోనురకం) 1100 కి 130-0-0. 150-0-0: రెండోరకం కొబ్బరిచేరి 95-0-0, 105-0-0: ఆముదము (మిల్ డిలివరీ) ఎక్సు పెల్లరు పవర్ ఇంగ్లీషు కాండి 500 పౌనుఒగంది 11 వ రకం 170-0-0

దక్కెర: కాన్పూరు 51-0-9 52-0-9 బంగారు, వెండి: నవరను 1 కి (ఎల్లరదర) 45-2-0 పెట్లాబంగారు తుం 64-10-0. పీనవెండి తుం 100 కి (రెడి) 118-0-0 తుం వెండి 1 కి 1-3-0.

పేర్పాటాకు, ప్రత్యేకం

లండన్ వెండి మార్కెటు

లండన్, నవంబరు 15:—

వెండి వ్యాపారం మందంగా నుంటూ అతి స్వల్ప వ్యాపారం జరిగెను.

	నిన్నటి ధర	నేటి ధర
హాజరు	23¾	23⅝
వాయిదా	23½	23½

బంగారు

సున్నితమైన బంగారుకడ్డీలు

హాజరు పౌ. 8-8-0 పౌ. 8-8-0

లండన్ వేరుశనగ మార్కెటు

లండన్, నవంబరు 15:—

	నిన్నటిధర	నేటి ధర
వేరుసెనగలు కొరామాండల్ పప్పు – ఇండియా తూర్పుకోస్తా నరుకు అన్ను 1 కి నామరం	పౌ. 30-7-6	పౌ. 30-7-6
రిచో పప్పుకోస్తా నరుకు అన్ను 1 కి నామరం	పౌ. 30-7-6	పౌ. 30-7-6

న్యూయార్కు రూదిమార్కెటు

న్యూయార్కు, నవంబరు 15:

న్యూయార్కు దూది: డిశెంబరు 21.77 / 21.77 జనవరి 21.75 / 21.75 మార్చి 21.86 / 21.86 మే 21.88 / 21.90 జూలై 21.69 / 21.70 అక్టోబరు 20.93 / 20.97 డిసెంబరు 20.83 / 20.83 జనవరి 20.81 / 20.81 మార్చి 20.80 / 20.85.

మిడ్లింగ్ హాజరు	22.25
డిశెంబరు (గరిష్టధర)	21.77
(కనిష్టధర)	21.6[illegible]

డిసెంబరు వాయిదా ధరలు

నేటిప్రారంభం వెం	21.68
నిన్న ..	21.80
నేటి ముగింపు వెం	21.77
నిన్న ..	21.66



కేన్సరును నయము చేయవచ్చు

వైద్యశాస్త్రము నెమ్మదిగా నైనప్పటికి నమ్మకంగా కేన్సరును నయము చేయుటకై పాటుపడుచున్నది. ఈ భయంకరవ్యాధి సాధారణముగా అన్నకోశమునందు, స్తనములయందు బయలుదేరును; కాని ఏ అవయవమందైనను, ఎముకలు తుదకు చర్మమునందుకూడా ఇది బయలుదేరవచ్చును.

ప్రారంభదశలో బాధ వుండక తెలుసుకొనుట కష్టముగా నుండును. మీరు అప్పుడప్పుడు పరీక్ష చేయించుకుని భద్రముగా నుండుట మంచిది; ముఖ్యంగా మీ వయస్సు 40 దాటినప్పుడు అనారోగ్య లక్షణములను అవి ఎంత స్వల్పమైనప్పటికి అశ్రద్ధచేయకండు.

ముఖ్యంగా స్తనములో కంతిగాని లేక దళసరియగుట, కురుపు పరిమాణములోనూ, వర్ణములోనూ విశేషమైనమార్పు, పుండు నయముకాకపోవుట, ఎడతెగని అజీర్ణము దీనిసాధారణ లక్షణములలో కొన్ని.

పీటిలో వేటిపల్ల మీరు బాధపడుతున్నప్పటికి వెంటనే డాక్టరును చూపండి—కేన్సరు నయంకావటం కేవలం ఎంతో ముందరే నిర్ధారణ చేసి చికిత్సచేయటంమీద ఆధారపడియున్నది.

☆ ☆ ☆

భారతదేశమునందు ప్రజల ఆరోగ్యమును కాపాడుదుమనేశయముతో ఈ పొడ్వరిక చేయబడినది. అప్పుడేశమూ ఈ ప్రకటనకర్తలదేశమూ వకటే.

న్యూ యేషియాటిక్ యిన్సూరెన్సు కంపెనీ లిమిటెడ్.

జీవితము, అగ్ని, నౌక, ప్రమాదములు, మొదలైన భీమావ్యాపారము నిర్వహింపబడును.

హెడ్ఆఫీసు:—న్యూ యేషియాటిక్ బిల్డింగు, కనాట్ సర్కస్, న్యూ ఢిల్లీ.
మద్రాసు ఆఫీసు:—289, లింగరెట్టివీధి, జి. టి.
బెజవాడ ఆఫీసు:—బెజవాడ.
త్రిచీ ఆఫీసు:—వినాయకపురం, టెన్నూరు.
కాలికట్ ఆఫీసు:—హుజూర్‌రోడ్, కాలికట్, మలబార్.

లోకప్రసిద్ధిపొందిన
పి. వి. రాజన్ అండ్ కంపెనివారి
శ్రేష్ఠమైన మదరాసు నస్యం
R. S. సుగంధ ముక్కుపొడి
అన్నిటిలో సాటిలేనిది. ధర వివరములకు వ్రాయుము.
తయారించేవారు } పి. వి. రాజన్ అండ్ కంపెనీ, అర్కోణం Arkonam, N. A. Dt



మీరిదివరకెన్నడు వాడని
మనోజ్ఞమైన సబ్బు

The loveliest soap you've ever used..

TOILET & MEDICINAL

కేరళ వేప సబ్బు

VEP

(MARGOSA)

SOAP

కేరళ సోప్ యిన్‌స్టిట్యూట్,
కాలికట్.

ఈ బ్బ స ము, క్ష య

ఒకటోబరో క్రిములను సంహరించు గ్యారంటీ మందు. "ఆస్తోడైనా"(రిజిస్టర్డు) పని దర్శకాస్ నాగమోగి (దని పోయిన భోజాలో గాలుగూరు) బ్రతికించినట్లే కడపట్టబడి గా. బుడ్డి రు. 2-8-0. బాబులుఅర్గ్లుమున ఆయిదు.

W. DYE & CO.,
P. O. Wari, Dacca A. P. (Bengal)

స్టాక్ :- రాజా మెడికల్ హాల్, 31, భరంరాజా స్ట్రీటు, బెంగుళూరు కంటోన్మెంటు.

ట్రేడ్ మార్కులు

క్రొత్త ఆర్డినెన్సు ప్రకారం గవర్నమెంటు రిజిస్ట్రేషన్ వివరాలు ఉచితం.
గవర్నమెంటు రిజిస్టర్డు ఏజంటు.

ఎల్. ఆర్. స్వామి పెద్ద చెట్టు వీధి తిరుచినాపల్లి.

వారక్కడ ఉన్నారు

సిక్కు నాయక్ సాహసకృత్యం

మాంగోమికోల్లా జాటోస్కుల్ అయిన నాయక్ గుల్జారాసింగు నూంగా - బుక్కి డాంగ్ గోడ్డుసమీపంలో సస్థ యిలను తీసుకు వెళ్లడంలో మూడుసార్లు పేరు పొందాడు.

మొదటిసారి జరిగినది యిది. రెండు లారీలు ఒక వరిచేనుప్రాంతంలో దిగబడి పోయాయి. శత్రువులు కాల్పులు చేస్తున్నప్పటికి ఇతడు తన లారీతో వాటిని బయటికి లాగాడు. రెండవసారి ఇతను నడిపే లారీయే దెబ్బతిన్నది. ఇతను స్వల్పంగా గాయపడ్డాడు. కాని తన లారీని వెనక్కి తీసుకు రాగలిగాడు. మూడవసారి ఇతను తన లారీలోని సామగ్రిని దించుతుండగా జపానువారు దానిపై కాల్పులు చేశారు. ఇది ప్రమాదకరంగా వున్నప్పటికి ఇతను తనపని నిర్వర్తించాడు. ఇక లారీ కదులుతుండగా, జపానువారు దానిపై సూటిగా దెబ్బతీశారు. కాని, అదృష్టవశాత్తు అది పరుగుసాగించింది. నాయక్ దెబ్బ తప్పించుకొని తన లారీతో సురక్షితంగా వెళ్లిపోయాడు.

అది అంతా తన నిత్యకృత్యమే నని నాయక్ గుల్జారాసింగు భావిస్తూవుండవచ్చు కాని, ఇతని అచంచలధైర్యంవలన విజయం మరింత సమీపంలోకి వచ్చింది. మీరు కూడా సత్వరవిజయానికి సహాయపడగలరు. భారతసైన్యంలో చేరడం యెల్లాగో మీ స్థానిక రిక్రూటింగు ఆఫీసరును అడగండి. 15

బ్రిటానియా డైమండ్ కంపెని
రంగూన్ కమలములు తయారింపువారు
తిరుచినాపల్లి.
ధరలజాబితా ఉచితం.
బోకు వర్తకులకు వారాకైనా సరీ మీషా.

యుద్ధానంతరం ఇరిగేషను స్కీములు

మదరాసు ఉపసంఘంలో చర్చ

మదరాసు, నవంబరు 15: యుద్ధానంతర ఇరిగేషను ఉపసంఘం గత వారం ఉద్యోగులు ప్రెస్టీగారి అధ్యక్షతను సమావేశమయినపుడు సర్ హెన్రీహోర్డు, బి. రామచంద్రారెడ్డి, వి. ఎస్. త్యాగరాయముదల్యారు సభ్యులుగ చేర్చుకొనబడిరి.

సభికులవర్క్సుశాఖవారు తయారు చేసిన స్కీముల ఖర్చుల అంచనాలు ప్రాతధరలు కూలీల ననుసరించి లెక్కించినట్లుంది. వాటిని సవరించాలనియు, స్కీములన్నీ నిర్వహించినచో ధాన్యం ఎంత యెక్కువ పండునో అంచనా వేయాలనియు, యుద్ధానంతరం తిరిగి బర్మా బియ్యం దిగుమతయితే, ఉత్పత్తి యెక్కువచేయుట నష్టమగునేమో చూచుకోవాలనియు నట్టు లేకుగారు సూచించిరి.

పొలాలలో మురుగునీటి పారుదల సౌకర్యములు యెక్కువగ లేక ముఖ్యంగా దెల్టా ప్రాంతాలందు పంట తక్కువగనుండని డా॥ విశ్వనాథంగారు సూచించిరి. డ్రెయినేజి స్కీములుకూడ చేర్చబడునని అధ్యక్షులు చెప్పిరి.

మరలివచ్చు సిపాయిలను యీ స్కీములందు పనికి యూనిటుల పాళంగా నియమించినచో ఖర్చు మూడింతలగునని మాస్టరుమనుగారు నిరి. వారిని కూలీల పద్ధతిని నియమించు మని చీఫ్ ఇంజనీరుగారు జెలిపిరి.

ఇండియాప్రభుత్వంవారు ముందుగా అన్ని శాఖలలో 5 సం॥ స్కీములు తయారుచేసి జనవరి 15 లోగా పంపమన్నారు. గనుక అవి డిశంబరు 6 తే జరుగు సభలో చర్చించుటకు నిశ్చయించబడెను

ఆంధ్ర సెనేటు

దత్తమండలాలను చేర్చుటకు తీర్మానం

మదరాసు, నవంబరు 15: ఈనెల 17 వతేదీ నజరుగు ఆంధ్రసెనేటు సమావేశమున దు ఆనంతపూరు, కడప, కర్నూలు, బళ్లారి, చిత్తూరు జిల్లాలను ఆంధ్రవిశ్వవిద్యాలయ పాలనక్రింద చేర్చుటకు తగురీతి చట్ట సవరణ ఒకతీర్మానము ప్రతిపాదింపబడి, వెంకట సుబ్బరావుగారు నోటీసు యిచ్చిరి

నాగార్జునకొండ శిల్ప సంపదను వేరొకచోటకు మార్చరాదనియు, వైద్య కళాశాలలో 100 మంది విద్యార్థులను ఏటా చేర్చవలసినదనియు, ఎం. వి. కృష్ణారావుగారు ప్రతిపాదింప నోటీసు ఇచ్చారు.

న్యూటులు ఫెలు పరీక్ష ఫలితాలు ఎక్కువ చేయుటనీ ఆంధ్రచరిత్ర పీఠ మొకటి ఏర్పాటు చేయాలనీ మా. వెంకటరంగయ్యగారు ప్రతిపాదింప నోటీసు ఇచ్చారు.

ఆంధ్రవిశ్వవిద్యాలయ సిండికేటు

గుంటూరు, నవంబరు 15: ఆంధ్రవిశ్వవిద్యాలయ సిండికేటుకు సెనేటు ఎన్నిక 17 వ తేదీ సమావేశము జరుగును. ఈ క్రింద వారు అభ్యర్థులుగా ప్రకటింపబడిరి ఉపయ్యాల నరసింహరాజా, బెజవాడ గోపాలరెడ్డి, రావుబహదూర్, పి. గోవిందరావునాయుడు, దేశిరాజు హనుమంతరావు, ఖాన్ బహదూర్ హుమాన్ సాహెబ్ బహదూర్ మిర్జా హసనాలీ ఇస్పహానీ, పి వి కృష్ణయ్య, చౌదరి, ఎమ్. వి. కృష్ణారావు, డా॥ ఎల్. నారాయణ, ఎస్. బి. పి. పట్టాభిరామారావు, ఎమ్ పట్టాభిరామరెడ్డి, కె. సర్వేశ్వరశాస్త్రి, రావుసాహెబ్ జి. వి. సుబ్బయ్య, మామిడిపూడి వెంకటరంగయ్యగార్లు

అకడమిక్ కౌన్సిలుకు

అకడమిక్ కౌన్సిలుకు ఈ క్రింద్రివారు అభ్యర్థులు: రావుసాహెబ్ పి డి. ఎస్. రెట్టి, ఎస్. పార్థసారథినాయుడు, బి. రామచంద్రరావు, కె. శివరామకృష్ణారావుగార్లు.

మదరాసు రేడియో

నవంబరు 17 శుక్రవారం

(వి. యు. యం. 211 మీ.) ఉ॥ 8.30: సా॥ 2.30 టి. అమృతవల్లి. మ॥ 1.0 రేడియోమహిళామండలి. (తెలుగు) 1-40 రికార్డులు. 2-10; సా॥ 7-15 సోమసుందర మొదల్యారు. సా॥ 4.30 పిల్లలకై తెలుగులో ప్రసారం. సా॥ 5-30; రా॥ 8-15 టి. యస్. సి. వెంకటాచార్యులు (వీణ) రా॥ 8-0 నదీన విజ్ఞానము - మనము - తెలుగులో వసంత రావు వెంకటరావు ఉపన్యాసం. 9-0 పత్రికలు - ప్రభుత్వము - రా॥ సా॥ టి. ఏ. వి. నాథన్ ప్రసంగం. రా॥ 10-0 యూరోపియను సంగీతపు రికార్డులు.

మదరాసు 2. (60,98 మీటర్లు.) ఉ॥ 7-40 మ॥ 2-5 తెలుగులో వార్తలు. సా 6-50 రసతరంగిణి, 7-15 గ్రామీయులకై తెలుగులో ప్రసారం. 9-30 ఎం. సూర్యనారాయణమూర్తి.

బహిష్టు ఏకారణముచేతనైనా నరే 4, 5 మానములుగా విరిచిపోయినచో "ఋతుప్రవర్తిని" వాడిన తప్పక 24 గం॥లో గుణము కన్పించును. తెరుపుచేయదు. బరీదు రు 2/8. సంతాన విరోధమునకు "పర్వతి" శాశ్వతము రు. 3-0-0. శాశ్వతికము రు. 1-8-0 తపాలాఖర్చులు వేరే.
Kaviraj R. CHAKRAVORTHY,
Bhoanipore. Calcutta.
Stockists: Appah & Co., Esplanade, Madras

స్టేట్ కౌన్సిల్‌లో ఆహారచర్చ

విమర్శలకు సర్ శ్రీవాస్తవ సమాధానం

న్యూఢిల్లీ, నవంబరు 15: స్టేట్ కౌన్సిలులో ఆహార విధానంపై రెండురోజుల చర్చ ఓట్ల అవసరంలేకుండా ఇవాళ్తో ముగిసింది. ప్రతిపక్షవర్గంవారి సవరణలు లేనందుకు ఈపరిస్థితివచ్చింది. సర్ గోపాలస్వామయ్యంగారు, పి. ఎస్. సప్రూ, కలెక్టర్ గారలు నిర్మాణాత్మకమైన విమర్శలూ, సూచనలూ చేశారు. ఆహారసభ్యులు శ్రీ వాస్తవగారు మధ్య మధ్యన అందుకుంటూ చర్చను రక్తి కట్టించారు.

సప్రూగారు ఇంగ్లాండులోనూ ఇండియాలోనూ ఆహారపరిపాలనలో గల అంతరాన్ని వివరిస్తుండగా అధ్యక్షులు ఇక్కడ మీరు సహాయకారణం చేశారు గదా అని ఒక పుష్పక వేశారు అంతటితో సప్రూగారు ఆగ్రహావేశులై ఇక్కడ ఒక్కని రాజ్యం సాగించి మా సహాయాన్ని తృణీకరించింది ప్రభుత్వమే గాని సహాయం చెయ్యటానికి ఎప్పుడూ మేము వెనుకడుగు లేదన్నారు. అయితే భారతనాయకులు అత్మగౌరవం గలవారనీ, సమాన ఫోయాలో మాత్రమే సహకారం చేస్తారుగాని తక్కువవారుగా పనిచెయ్యరన్నారు.

సర్ యస్ గోపాలస్వామయ్యంగారు మాట్లాడుతూ ప్రజలను ప్రభుత్వంవారు పర్గా కూడ గట్టుగో లేక పోయారన్నారు. ఆహారసభ్యులు శ్రీ వాస్తవగారు జాతీయప్రభుత్వం వుంటే ఇంకా బాగా చేసేదనటానికి వంకేమీ లేదని ఒప్పుకున్నారు హుసేన్ ఇమాంగారు భారతదేశదాస్యంలో మగ్గుతున్నదనీ, ఇక్కడ దయాదాక్షిణ్యరహితమైన మాయ భారతప్రభుత్వం ఒకటి పరిపాలన నెరపుతోందన్నారు. సర్ ఉస్మాన్ గారు లేచి జిన్నా గాంధీగారలు ఏకాభిప్రాయానికి రాలేకపోతే తమకు మాయప్రభుత్వం ఎలా అవుతుంది? పూసకువచ్చారు. అంతటితో ఇమాంగారు ఆ జోయతగ్గి నేను ఆహారశాఖ నడ్డానని ఏమేమో గొణుగుకొన్నారు.

క్రిందటి సభలోకన్న ఇక్కడ శ్రీవాస్తవగారు కొంచెం లగ్గి సమాధానం చెప్పారు విమర్శలన్నిటినీ తాను ఎత్తుకొన్నారు. స్థానిక వ్యవహారాలు, స్థానిక ప్రభుత్వాలు మాసుకుంటాయన్నారు. సామాన్యంగా అన్ని రాష్ట్రాలకు చెందిన విషయాలు జాగ్రత్తగా ఆలోచిస్తామన్నారు. ఇంతవరకు తాము చేసిన దానికి సంతృప్తి వెల్లడించుకున్నారు. భారతప్రభుత్వాధికారాలను బ్రిటనుతో గట్టిగా చెప్పామనీ, పట్టుబడతామనీ అన్నారు. వాడకం దార్లకూ ఉత్పత్తిదార్లకూ బాధ లేకుండా ధరలు నిర్ణయించ పూనుకున్నామన్నారు. వచ్చేఏడాది బెంగాల్ భారం బెంగాలే వహించాలనీ, కేంద్రంపై పెట్టరాదనీ అన్నారు.

ఆహారశాఖ డైరెక్టర్ జనరల్ బి ఆర్. సేన్‌గారు నేపాల్‌లో బియ్యం వ్యవహారంలో రూ 70 లక్షల నష్టం మాట అబద్ధమనీ 5 లక్షలే ననీ అన్నారు. ఆరోగ్య విద్యాశాఖా మంత్రి జోగీంద్ర సింగ్‌గారు సస్యాభివృద్ధిగురించి చెబుతూ యుద్ధానికి పూర్వం వరి సాగు 7 కోట్ల 33 లక్షల ఎకరాలపై వుండేదల్లా ఈనాడు 20 కోట్ల 63 లక్షల ఎకరాలవరకూ పెరిగిందన్నారు. ఇంకా ఇనిగాక లెక్కలోకిరాని సాగు ఎంతో వున్నదన్నారు. 5½ కోట్లు ఇంతవరకూ వెచ్చించామనీ, ఇండియా, 15 ఏండ్లు ప్రభుత్వంవారు ఏర్పరచిన ప్రణాళికను అమలుచేస్తే స్వయంపోషకం కాగలదనిగూడా చెప్పారు.

పి. ఎస్. సప్రూ, దశాల్‌గారలు మొత్తం 11 మంది సభ్యులు చర్చలో పాల్గొన్నారు.

ధాన్యంధరల విషయమై సంభాషణలు

న్యూఢిల్లీ, నవంబరు 14: ఆహారధాన్యముల ధరల విషయమై ఇండియా ప్రభుత్వము, సం॥ రా॥ ప్రభుత్వము, పంజాబు ప్రభుత్వము జరుపుచుండిన సంభాషణలు నేటి ఉదయము సమాప్తమయ్యెను. ఈ సభకు ఆహారశాఖ సభ్యుడగు సర్. జే. పి. శ్రీవాస్తవగారు అధ్యక్షత వహించిరి. బియ్యము మున్నగు కొన్నిరకముల ధాన్యములకు గరిష్ఠధరలు నిర్ణయించు విషయము నను, ఈ ధరలు పంజాబు, సం॥ రా॥ ములలో ఒకే విధముగా నుండునట్లు చూచు విషయమునను సభవారికి యేకాభిప్రాయము కుదిరెనని తెలియుచున్నది. పిండిధర నిర్ణయింపవలెనని పంజాబు ప్రభుత్వమువారు సభలో పట్టుపట్టలేదని వారు తెలియుచున్నది. ఇందువిషయమై ఇండియా ప్రభుత్వమువారి నిర్ణయము ఈవారం ప్రకటింపబడునని అనుకొనుచున్నారు.

ఉద్యోగుల మార్పు

మద్రాసు, నవంబరు 16: కె. యస్ విశ్వనాథయ్యగారు మదరాసులోనుండి బళ్లారిజిల్లా రిజిస్ట్రారుగా మార్చబడిరి. అక్కడ నున్న వి. యం. ఏకాంబరపుగారు సెలవుపై పోవుచున్నారు. త్యాగరాయ ప్రభూ, కడప జిల్లా రిజిస్ట్రారుగ నియమింపబడిరి.

ప్రజాబుణచట్టం సవరణబిల్లు

అనధికార సభ్యుల సవరణల ఆమోదం

న్యూఢిల్లీ, నవంబరు 15: ఇవ్వాళ కేంద్రశాసనసభలో ప్రజాబుణచట్టం సవరణలతోసహా ఆమోదింపబడినది. ప్రభుత్వమూ ప్రతిపక్షులూ ఒక సమాధానానికి వచ్చినమీదట ఇది జరిగింది.

బియ్యపు నిల్వలు స్థాపించాలని కోరుతూ తాను ప్రవేశపెట్టిన బిల్లుకు అభిప్రాయార్థం శ్రమచేయడం తనకు అనధికారమేనని విద్యాశాఖ కార్యదర్శి పైసన్ ప్రకటించాడు.

ఆర్థికసభ్యుడు ప్రవేశపెట్టిన ప్రజాబుణ చట్టంపై మొదటి సవరణ కృష్ణమాచారిగారిచే తేబడింది. అందులు చట్టంలోని 7 వ క్లాజును నిబంధనగా ఉద్దేశింపబడింది ఈసవరణ. గవర్నమెంటు సెక్యూరిటీల స్వామిదారు చనిపోయినప్పుడు ఆ సెక్యూరిటీల బాపతు సొమ్ము ఎవ్వరికివ్వాలి అని ప్రశ్న.

చనిపోయిన వ్యక్తియొక్క దహనకృత్యాలు నెరవేర్చి కర్మకాండలు చేసేవారుగానీ, వారసత్వపుహక్కు గలవారుగానీ మాత్రమే అట్టిదానిని పొందడానికి అర్హులుగా బాంకువారిచే ఎంచబడాలని క్లాజులో ఉంది.

అట్లాకాక, మితాక్షరపద్ధతిప్రకారం ఉండే హిందూ అవిభక్త కుటుంబపు యజమానికిగానీ, సంసారవిషయాల యజమాన్యం వహించే వ్యక్తికిగానీ ఆ సెక్యూరిటీలను పొందే హక్కుండాలని సవరణ.

హిందూ అవిభక్త కుటుంబంలోని వారికి ప్రస్తుతం ఈ హక్కు ఉంది, అది అలాగే ఉండాలని ఈ సవరణ ఉద్దేశం.

9-వ క్లాజుకూడా ఒక సవరణ వచ్చింది. 5 వేలరూపాయల విలువకు మించని గవర్నమెంటు సెక్యూరిటీల స్వామిదారుడు చనిపోయినట్లయితే ఆతడు చనిపోయిన ఆరుమాసాలలోగా అతని వీలునామా ప్రకారంగానీ, అధికార పత్రం ద్వారాగానీ, వారసత్వపు హక్కుమూలంగాగానీ అతనికి సంబంధించినవారు బాంకుకు తెలియపర్చక పోయినట్లయితే ఆ సెక్యూరిటీలు కర్దు యడానికి ఈ క్లాజులో అవకాశం ఉంది.

బాంకువారే అట్టి వ్యక్తికొరకు గాలించి ప్రయోజనం ఏమీ లేదని పూర్తిగా తోచిన పిమ్మట సెక్యూరిటీలను కర్దు చేయాలని సవరణ

సెక్యూరిటీలపై వడ్డీ క్లాజు 6 సం॥ లోగా చెల్లుబడకపోతే దానికి కాలపరిమితి పడుతుందని చట్టంలోఉంది. చట్టం ప్రకారం కొందరు వ్యక్తుల్ని కాలపర్యయం లేకుండా నిర్బంధించడం జరుగుతోంది. కనుక అట్టి వారికి అన్యాయం జరుగకుండే ఏర్పాటు వుండాలనే వుద్దేశంతో కాలాన్ని పరిమితం చేసే సవరణ వుండరాదని శ్రీ ప్రకాశంగారు ఒక సవరణ తెచ్చారు.

ఆర్థిక సభ్యుడు వీటినన్నిటినీ ఆమోదించి, మూడవ రీడింగు సందర్భంలో॥ శ్రీ॥ జేమ్స్ టైలర్ కాశీగార్ని కీర్తించాడు, అజార్ అలీగారు కూడా కీర్తిశేషుణ్ణి గూర్చి మాట్లాడారు.

బియ్యపు ఫండు

తరవాత, బియ్యం ఫండు స్థాపించాలనే విషయమై పైసన్‌గారు ప్రతిపాదించిన బిల్లుపై చర్చ జరిగింది. 1945 ఫిబ్రవరి 28 లోగా ప్రజాభిప్రాయాన్ని కనుగొనే నిమిత్తం ఈ బిల్లును ప్రచురించాలన్న ఇజాక్ సేట్‌గారి సవరణకు పైసన్‌గారు ఒప్పుకున్నారు. రేపుకూడా చర్చ జరుగుతుంది.

సలహాసంఘాలు

భారతప్రభుత్వంలోని వివిధశాఖలకు, వాటివాటి కార్యకలాపాలలో సలహాలు స్తూండేందుకుగాను వేరువేరు స్థాయిసంఘాలను ఏర్పరచాలని శాసనసభ ఒక తీర్మానమైన ఉత్తరువు చేయాలని ఇజాక్ సేట్‌గారు ప్రతిపాదించిన చిత్తు సవరణను సెలక్టు కమిటీ విచారణకు పెట్టవానికి సదస్యులు అంగీకరించారు. ఈ సంఘాలలో ఉభయశాసన సభల సభ్యులతో పాటు శాసనసభ నిశ్చయించేవారుకూడా వుంటారు. యీ సంఘాలు కుండవలసిన అధికారాలూ, వాటి కాలపరిమితి మొదలైన అంశాలను శాసనసభే ఎప్పటికప్పుడు నిశ్చయిస్తూంటుంది. ఈ సంఘాల సాంవత్సరిక నివేదికలను శాసనసభా సభ్యులకు అందచేయాలి.

మతసఖ్యతకు క్రొత్తసూచన

మజ్లిసంఘం కార్యదర్శి ప్రకటన

న్యూఢిల్లీ, నవంబరు 15: ప్రముఖులగు మహమ్మదీయ జాతీయవాదులు హిందూ మహమ్మదీయ సఖ్యతకు ఒక క్రొత్త ప్రణాళికను రూపొందించినియు దానికి సుముఖులుగా నుండవలయు పాట్నా నుండి తెలుపబడిన వార్త అవాస్తవమని అ. భా. ముస్లిం మజ్లిస్ కార్యదర్శి డా॥ సాకతుల్లాసా అన్సారీగారు ప్రకటించుచున్నారు. జమయితుల్ ఉలేమా హింద్ అధ్యక్షులు మౌలానా హుసేన్ అహమ్మద్‌గారు సుహార్దుని కలిసికొనుటగాని, ఒక ప్రణాళికను సూచించుటగాని ఎన్నడు జరిగియుండలేదని డా॥ అన్సారీగారు చెప్పుచున్నారు. (అ. ప్రె)

జె. డబ్ల్యు. డిపోవారి
గ్రేప్ టానిక్.
విదేశవస్తువులిందేమీ కలియవు
మూలికలతో తయారు మనదేశముననే
పురిటిలోని బిడ్డలకుకూడ నీయదచ్చును.
సదా ఆరోగ్యమును కాపాడును. ఏవ్యాధులున్నను
చోజేసి నిజబల మొసగును. వేలకు వేలు సీసాలు
విక్రయ మగుచున్నది.
సోల్ ఏజంట్లు:- వి. యస్. నారాయణ సన్సు, కాకినాడ.
బ్రాంచీలు - బెజవాడ, విశాఖపట్నం, విజయనగరం.

కంట్రోల్సు ఉంటే

ఉత్పత్తిదారుకు సరసమైన ధరవచ్చును, వ్యాపారస్థునికి న్యాయమైన లాభాలు వచ్చును, మీకు సరియైన వెలలకు వస్తువులు వచ్చును.

మందుల కంట్రోలు
ఉత్తర్వు
అమలు జరిగేవిధం

మీరు ఏవో కొన్ని మందులు కొంటారు. మందుల కంట్రోలు ఉత్తర్వు వివరాలు తెలుసుకోడం వలన మీరు డబ్బు మిగుల్చుకోగలరు. దీని షరతులు ఇవి.

1. కెమిస్టులు అమ్మే మందులు మొదలైన వస్తువులలో 1700 వాటికి, టోకు రిల్లర గరిష్ట అమ్మకం వెలలను ఈ ఉత్తర్వులో నిర్ణయించారు. ఢిల్లీలోని సివిల్ లైన్సులో ఉన్న ప్రచురణల మేనేజరు దగ్గరనుండిగాని, ప్రభుత్వ ప్రచురణలను అమ్ముటకు అధికార మీయబడిన ఏ ఏజెంటుదగ్గ నుండిగాని 9 అణాలవెలకు, పోస్టు ఖర్చు మీరు పెట్టుకో అక్కరలేకుండా, ఈమందుల జాబితా (అకారాదిగాను) నిర్ణీత వెలలతోను, మీరు తెప్పించుకోవచ్చును. ఈ జాబితాలో చేర్పబడని మందులపైన కూడ ఈ ఉత్తర్వులో కంట్రోలురు షరతులుగలవు. ఎక్కువ ఖరీదు చార్జి చేయబడినట్లు అనుమానముంటే అట్టి కేసులు రిపోర్టు వస్తే అందుపై చర్యతీసుకొన వీలగును.

2. కంట్రోల్ ధరకంటె ఎక్కువ వెలలకు అమ్మడం ఏ కెమిస్టుగాని వ్యాపారస్థుడుగాని చేస్తే అది నేరమగును. తగిన సరియైన కారణంలేనిచో, తనవద్ద స్టాకు ఉన్న మందులు అమ్మ నిరాకరించడ మునేరమగును. అడిగితే, సగదు రసీదుకూడ ఇవ్వవలసియున్నది. నేరస్థులకు జరిమానా విధింపవచ్చును. వారిని ఖైదు చెయ్యవచ్చును. వారి మందులస్టాకులు ప్రభుత్వంవారు వశపరుచుకోవచ్చును.

3. రాష్ట్రీయ లైసెన్సింగ్ అధికారి ఇచ్చిన లైసెన్సు లేకుండా ఏ వ్యాపారస్థుడూ మందుల వ్యాపారం చెయ్యకూడదు. లైసెన్సు పొందిన వారిపులవారందరూ, ఈ ప్రకటన దిగువ కనపరచిన గుర్తును, కంట్రోల్ ధరల జాబితాను ప్రాముఖ్యంగా కనపడేటట్లు ప్రదర్శించవలెను.

4. యూనాని, ఆయుర్వేద మందులకుతప్ప, దిగుమతి చేయబడే అన్ని మందులకూ ఈ దేశంలోనే తయారయే మందులకున్ను, ఈ ఉత్తర్వు వర్తించును.

మరా: కొండలపై ఉండే కొన్ని ప్రదేశాలలో, నూటికి 5 చొప్పున ఆదనపు వార్జి చెయ్యవచ్చును. అట్టాయిపున్నగాని, పెట్రోలు పన్నుగాని వార్జి చేయవలసిన చోట ఆది సగదు రసీదులో వేరే తెలుపబడవలెను.

మందులు కొనేముందు, కంట్రోల్ వెలలున్న జాబితా మీ మందుల వ్యాపారస్థునివద్ద ఉన్నదో లేదో కనుక్కొని దానిని చూడండి. కంట్రోల్ ధరల జాబితాలోనే మీ ప్రాంతానికి లైసెన్సింగ్ అధికారి యెవరో తెలుపబడి వున్నది. కంట్రోల్ ఉత్తర్వును ఉల్లంఘించిన కేసులను వారికి రిపోర్టు చెయ్యడానికి సంకోచింపబడ్డు.

వార్త విషయాలు తెలుసుకోండి
మీ హక్కులను కోరండి.

న్యూఢిల్లీలోని ఇండస్ట్రీస్ & సివిల్ సప్లయిస్ శాఖవారిచే ప్రకటింపబడినది.

AAA 1210 TG

ఇప్పుడు
మిగిల్చే ప్రతి
రూపాయితో

యుద్ధం ముగిసిపోయిన తర్వాత ఎక్కువ కొనగలరు. ఈనాడు ధరవరులు అత్యధికంగా ఉంటూ ఉండగా మనం వస్తువులను కొంటే డబ్బుదండుగేగాని గిట్టుబాటు కాదని తెలిసినసంగతే గదా! అంతేకాక ధరలు తగ్గుదలలో ఉన్న మాట జ్ఞాపకం ఉంచుకొండి. ఒక ఏడాదిక్రిందటికి ఈనాటికి బట్టలధరలలోనూ, ఆహారధాన్యాల వెలలలోను, మందులు మొదలైన వాటి ఖరీదులలోను ఎంత తేడా కలిగిందో చూడండి. బుద్ధిమంతుడు తన డబ్బు కూడిక చేసుకొన్నాడు. ముసుపటికంటె యిప్పుడు చవకగా కొనుక్కోగలడు. అన్నిటికంటె వివేకమైన పని యేమనుటంటే వీలైనంత యెక్కువగా ఈనాడు కూడికచేస్తే, యుద్ధానంతర శాంతికాలంలో మీ డబ్బుతో రెండు రెట్లయినా అధికం కొనవచ్చును.

మీరు మిగిల్చే గరంధ్రమైన పెట్టుబడిగా ఉండేటట్లు జాగ్రత్తపడండి. ఈ రోజులలో సామ్రులు, భూమీ, యిళ్లూ, తయారు చేయబడే సామగ్రి మొదలైనవి కొనడంలో ధనం వ్యయం చెయ్యడం నష్టమే అవుతుంది. వీటి ఖరీదులు అమితహెచ్చుగా ఉన్నవి. కొన్నాళ్లకు తగ్గిపోగలవు చూడండి.

మీ ధనం సురక్షితంగా ఉండాలన్నా, న్యాయమైన లాభం రావలన్నా, ప్రభుత్వ బుణాలలోనో, పోస్టు సేవింగ్స్ సర్టిఫికేట్లలోనో, ఇన్సూరెన్సు పాలసీలలోనో, సహకారసంఘాలలోనో, తపాలాఫీసు సేవింగ్సు బ్యాంకులలోనో, సేవింగ్సుబ్యాంకు అకౌంటులలోనో దాచుకోండి.

వీలైనంత ఎక్కువగా
కూడిక
చెయ్యండి.
మిగిల్చినదంతా
పెట్టుబడి పెట్టండి

దేశీయ యుద్ధరంగంవారు దేశీయులకు చేసే విజ్ఞప్తి.

AAA 1113 TG.

Edited, Printed & Published by S.SambhuPrasad at the Andhra Patrika Press,
7 Thambu Chetty St., Madras